RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 80 | ఆదివారం 9 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 80 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 SUNDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00




## బెంగళూరు పరప్పన జైలులో ఫోన్లు మాట్లాడుతూ, టీవీలు చూస్తున్న ఖైదీలు!

కర్ణాటక రాజధాని బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో ఖైదీలు నిబంధనలకు విరుద్ధంగా సరదాగా గడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖైదీలు మొబైల్ ఫోన్లు వాడుతున్నారని, టీవీలు చూస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్స్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. శిక్షలు పడినప్పటికీ ఖైదీలు కొందరు నిబంధనలకు విరుద్ధంగా గడుపుతున్నట్లు సమాచారం. 1996-2022 మధ్య 20 మంది మహిళలపై అత్యాచారం చేసి, వారిలో 18 మందిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన ఉమేశ్ కు తొలుత కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, సుప్రీంకోర్టు దానిని 30 ఏళ్ల కఠిన కారాగార శిక్షగా మార్పు చేసింది. ఇదే జైలులో ఉన్న ఉమేశ్ మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతున్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి.

## లాలూ పేరు చెప్పి మోదీ భయపెడుతున్నారు: ప్రశాంత్ కిశోర్

**ఈసారి ప్రజలు కొత్త ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారని వ్యాఖ్య**


**బీహార్‌కు జన్ సురాజ్ పార్టీనే అసలైన ప్రత్యామ్నాయమని వెల్లడి**

**గతంలో మోదీ విపక్ష కూటమిని 'లఠ్‌బంధన్' అని విమర్శించారు**



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీహార్ ఎన్నికల్లో ఓట్లు దక్కించుకోవడం కోసం, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) పాలన గురించి ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈసారి బీహార్ ప్రజలు ఓటు వేయడానికి జన్ సురాజ్ రూపంలో ఒక కొత్త ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. "ఆర్జేడీ భయాన్ని చూపించి ఓట్లు రాబట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారు, ఎందుకంటే ఆయన చెప్పడానికి మరేమీ లేదు. దశాబ్దాలుగా ఎన్డీయే, బీజేపీ, నితీశ్ కుమార్ ఓట్లు పొందడానికి లాలూ భయాన్ని చూపడమే ఉత్తమ మార్గంగా ఎంచుకున్నారు. 'పనులు జరిగాయా? లేదా? అన్నది పక్కనపెడితే, కనీసం జంగిల్ రాజ్ తిరిగి రాలేదు కదా' అని ప్రజలు అనుకునేలా చేశారు. కానీ ఈసారి పరిస్థితి మారింది. జంగిల్ రాజ్ తిరిగి రాకూడదంటే, మరి మీకెందుకు ఓటేయాలి? జన్ సురాజ్ ఒక కొత్త ప్రత్యామ్నాయంగా ఉంది" అని కిశోర్ వివరించారు. ఆర్జేడీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ పాలన కాలాన్ని 'జంగిల్ రాజ్'గా బీజేపీ అభివర్ణిస్తుంటుంది. లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉన్న నేపథ్యంలో బీజేపీ ఈ పదాన్ని విపక్షాలపై విమర్శలకు అస్త్రంగా వాడుతోంది. గత వారం ప్రధాని మోదీ మాట్లాడుతూ బీహార్‌లోని 'జంగిల్ రాజ్'ను మరో 100 ఏళ్లయినా మర్చిపోలేరని అన్నారు. ఆనాటి పరిస్థితులను యువతరానికి వివరించాలని రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలకు, వృద్ధులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్ష కూటమిని 'ఘట్‌బంధన్' (కూటమి) కాదని, 'లఠ్‌బంధన్' (నేరగాళ్ల గుంపు) అని అభివర్ణించారు. ఢిల్లీ నుంచి బీహార్ వరకు ఉన్న విపక్ష నేతలంతా బెయిల్‌పై బయట ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో రికార్డు స్థాయిలో 64.66 శాతం ఓటింగ్ నమోదైంది. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధికం. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు.. రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రకటిస్తూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. గతేడాది శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి. 26 రోజుల వ్యవధిలో లోక్‌సభ 20 సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశమయ్యాయి. ఆ సెషన్‌లో లోక్‌సభ ఉత్పాదకత 54.5 శాతంగా, రాజ్యసభ ఉత్పాదకత 40 శాతంగా నమో దైంది. అప్పుడు ఐదు బిల్లులను ప్రవేశపెట్టగా, 'భారతీయ వాయుయాన్ విధేయక్ 2024' బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరిగాయి. ఆ సమావేశాల్లో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో ఉభయ సభల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. లోక్‌సభ కేవలం 31 శాతం, రాజ్యసభ 38.8 శాతం ఉత్పా దకతను మాత్రమే నమోదు చేశాయి. ఆ సెషన్‌లో 15 బిల్లులు చట్టరూపం దాల్చాయి.

# 48 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్


**ప్రభుత్వ కార్యక్రమాల పట్ల 48 మంది ఎమ్మెల్యేల నిర్లక్ష్యం**

**పెన్షన్లు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీకి గైర్హాజరు**

**ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**

**సంబంధిత ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు ఇవ్వాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశం**

**ప్రజాప్రతినిధులు ప్రజలకు చేరువ కావడం తప్పనిసరి అని స్పష్టీకరణ**



అమరావతి: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి కీలక కార్యక్రమాలకు హాజరుకాని 48 మంది ఎమ్మెల్యేల తీరుపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించవద్దని, సంబంధిత ఎమ్మెల్యేలందరికీ తక్షణమే నోటీసులు జారీ చేయాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ప్రభుత్వ ఉద్దేశాలు నెరవేరతాయని, పాలనా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండటం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి నిర్లక్ష్యం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీఎం పేర్కొన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో, ప్రభుత్వ కార్యక్రమాలకు గైర్హాజరైన 48 మంది ఎమ్మెల్యేలకు పార్టీ కార్యాలయ సిబ్బంది త్వరలోనే నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం

అమరావతి: ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవా దుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుందని భావిస్తున్నారు.

## బీహార్‌లో నారా లోకేశ్ ఎన్నికల ప్రచారం



అమరావతి: జాతీయ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ మరోసారి తన ఉనికిని చాటుతోంది. ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) అభ్యర్థులకు మద్దతుగా ఆయన రెండు రోజుల పాటు బీహార్‌లో పర్యటించనున్నారు. వివరాల ప్రకారం, శనివారం (నవంబర్ 8) మధ్యాహ్నం కల్యాణదుర్గం పర్యటన ముగించుకుని లోకేశ్ నేరుగా పాట్నాకు బయలుదేరనున్నారు. అదే రోజు సాయంత్రం ఆయన రెండు కీలకమైన సమావేశాల్లో పాల్గొంటారు. అనంతరం ఆదివారం ఉదయం పాట్నాలో ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే నవంబర్ 6న తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ పూర్తి కాగా, రెండో విడత పోలింగ్ నవంబర్ 11న 122 స్థానాలకు జరగనుంది.

# ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు: పంచుమర్తి అనురాధ

- ఐఫోన్ విడిభాగాల తయారీకి కీలక కేంద్రంగా కుప్పం
- రూ.586 కోట్ల పెట్టుబడితో హిందాల్కో పరిశ్రమ ఏర్పాటు
- చంద్రబాబు, లోకేశ్ కృషితోనే ఇది సాధ్యమైందన్న అనురాధ
- జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శ
- దొంగ మెయిల్స్‌తో జగన్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణ
- ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు




అమరావతి: ప్రపంచ ప్రఖ్యాత యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని, అందుకు కుప్పం నియోజకవర్గం గేట్‌వేగా మారిందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తున్నాయని ఆమె కొనియాడారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అనురాధ అభివర్ణించారు. అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇకపై కుప్పం నుంచే సరఫరా అవుతుందని ఆమె ప్రకటించారు. ఇందుకోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 613 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించడంతో పాటు, లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి వంటి అనుబంధ రంగాల్లో వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ పరిణామంతో ఆంధ్రప్రదేశ్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో భాగమైందని, దానికి కుప్పం ప్రవేశ ద్వారంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ గత 16 నెలలుగా దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. ఆయన అవిశ్రాంత కృషితో ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించగలిగారని చెప్పారు.

**జగన్ పై తీవ్ర విమర్శలు**

జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలైందని అనురాధ తీవ్రంగా విమర్శించారు. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, కనీసం రాజధాని కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, గంజాయి, కిడ్నాప్‌లు, అత్యాచారాలతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తుంటే, జగన్ రెడ్డి దొంగ మెయిల్స్ పంపుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు. తన సొంత పరిశ్రమలైన నకిలీ మద్యం, అక్రమ మైనింగ్ దందాలు మూతపడతాయనే భయంతోనే జగన్ ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ హయాంలో పీపీఏలు రద్దు చేయడం వల్ల ప్రజల సొమ్ము రూ.10,000 కోట్లు జరిమానాగా కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. వైసీపీ నేతలు ఎన్ని గిమ్మిక్కులు చేసినా, కుట్రలు పన్నినా రాష్ట్రాభివృద్ధిని ఆపలేరన్నారు. రాష్ట్రాన్ని కాపాడేది, జగన్ కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టేది చంద్రబాబు నాయుడేనని ఆమె స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమను తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించబోము ... జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 08 : మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రయాణికుల భద్రతకు ముఖ్య ప్రాధాన్యతనివ్వాలని నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చేసి వాటి పత్రాలను, ప్రయాణికుల పట్ల భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను పరిశీలించి డ్రైవర్లకు పలు భద్రత సూచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడానికి ప్రధానమైన కారణం మద్యం సేవించి వాహనాల నడపడమేనని తెలిపారు. దీనిని నివారించడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత రెండు నెలల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 2182 మందిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే 535 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన చోటుచేసుకునే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిని సంబంధిత న్యాయస్థానం ముందు హాజరు పరిచి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల మార్టూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి వారిపై, వారి యాజమాన్యంపై కేసు నమోదు చేశామని తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం నిత్యం కృషి చేస్తుందన్నారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా గత 4 రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలతో సాయంత్రం 6 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. 224 ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసి నిబంధనలు పాటించని 55 వాహనాలకు రూ.1,57,405/- నగదు



జరిమానా విధించడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలో ప్రధానంగా ఉన్న జాతీయ రహదారులైనా %చీ=%16, 216, నామ్ హైవే ల పై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా నుండి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, వైజాగ్ తదితర అనేక ప్రదేశాలకు వెళ్ళు వాహనాలు ప్రధానంగా ఈ మార్గాల ద్వారానే ప్రయాణిస్తున్నాయన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులను 5 బృందాలుగా ఏర్పాటు చేసి %వీఎ×% అధికారులతో కలిసి సంయుక్తంగా ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో బస్సులను రోడ్డు పక్కన సురక్షితమైన ప్రదేశంలో నిలిపి బస్సు డ్రైవర్ కు ఆల్కహాల్ పరీక్ష నిర్వహించడం, బస్సు యొక్క పర్మిషన్, ఫిట్ నెస్, డ్రైవర్ యొక్క లైసెన్స్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల భద్రతా దృష్ట్యా తీసుకుంటున్న చర్యలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న వస్తువులు లేకుండా తనిఖీ చేయడం, ఏవైనా అనుకోని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఏ విధంగా స్పందించాలో డ్రైవర్లకు, సిబ్బందికి, అదేవిధంగా ప్రయాణికులకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేయటం వలన ప్రయాణికులకు కూడా అవగాహన పెరుగుతుందని



డ్రైవర్లు సిబ్బంది కూడా క్రమశిక్షణతో మెలుగుతారని ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా జరుగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయాణికులు నగదును చెల్లించి ప్రయాణం చేసేటప్పుడు సౌకర్యంతో పాటుగా రక్షణ పరమైన సౌకర్యాలు కూడా పొందే హక్కు ఉందని ప్రయాణికులు కూడా బస్సు ఎక్కేటప్పుడు అత్యవసర ద్వారం ఎక్కడుంది?, ఎటువంటి జాగ్రత్తలు బస్సు యాజమాన్యం తీసుకుంటున్నారు?, డ్రైవర్ మరియు ఆ బస్సు సిబ్బంది కండిషన్ ఎలా ఉన్నదని కూడా గమనిస్తూ ఉండాలని, ఏదైనా భద్రతాపరమైన లోపం ఉన్న డ్రైవర్ మరియు సిబ్బంది భద్రత విషయంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న, మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారన్న అనుమానం ఉన్న వెంటనే 112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

# కేంద్ర బృందం పర్యటనకు అధికారులు సిద్ధంగా ఉండాలి... కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 06 : నవంబర్ 10వ తేదీ జిల్లాలో కేంద్ర బృందం పర్యటించడం జరుగుతుందని అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఈ నెల 10 న జిల్లా లో కేంద్ర బృందం పర్యటన కు సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్, పంటల నష్టం వివరాలు వంటి అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆర్ %డ% బి మరియు పంచాయతీ రాజ్ రోడ్లు, కాల్వర్టులు,డ్రైనేజి, కాల్వల నష్టాల అంచనా పై కేంద్ర బృందం బాపట్ల జిల్లాలో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ముందుగా కేంద్ర బృందం జిల్లా కలెక్టరేట్ చేరుకొని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ వద్ద వివిధ శాఖల ద్వారా జరిగిన నష్టం పై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఫీల్డ్ విజిట్ చేయడం జరుగుతుందన్నారు. శాఖల వారిగా జరిగిన నష్టం పై రిపోర్టును జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని సంబంధిత శాఖల అధికారులన ఆదేశించారు. జలవరుల శాఖకు సంబంధించి 3 డివిజన్ల పరిధిలో ఎంత నష్టం జరిగిందని, దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలను జాయింట్ కలెక్టర్ అందజేయాలని, వ్యవసాయ, ఉద్యాన, ఆర్ %డ% బి, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ సంస్థ, విద్యుత్ ఇతర శాఖలకు సంబంధి ఎంత డమేజ్ జరిగింది దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలు జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# రాజ్యలక్ష్మి మృతిపట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



రాయల్ జర్నలిజం (పర్చూరు) నవంబర్ 08 : కారంచేడుకు చెందిన విద్యార్థిని యార్లగడ్డ రాజ్యలక్ష్మి అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తూ అనారోగ్యానికి గురై మరణించిన ఘటనపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. చిన్న వయస్సులోనే మృత్యువు ఆమెను కబళించడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి ధైర్యం చెప్పి, అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి ఆమె పార్థివ దేహాన్ని తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.విదేశాల్లో చదువుకుంటూ ఇలాంటి దుర్ఘటనలు జరగడం కుటుంబాలకు గొప్ప విషాదమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. రాజ్యలక్ష్మికి నివాళులు అర్పిస్తూ, ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# కుంకలమర్రులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం

- రూ.80 లక్షల సిసి రోడ్లకు శంకుస్థాపన ప్రారంభోత్సవం
- చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- మహాప్రస్థానంలో కైలాసనాధుని విగ్రహ ప్రతిష్ఠ
- గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా





రాయల్ జర్నలిజం (పర్చూరు) నవంబర్ 08 : కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో పలు అభివృద్ధి పనులను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం ప్రారంభించారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రూ.80 లక్షల వ్యయంతో సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తులు బాణాసంచా కాలుస్తూ, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రవేశద్వారం వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాల వేసి నివాళ అర్పించారు. అనంతరం గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అభిషేకం చేయించారు. గ్రామ శివారులో నిర్మితమవుతు న్న మహాప్రస్థానం వద్ద కైలాసనాధుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రోడ్లు, నీటి వసతులు, విద్యుత్, శానిటేషన్ తదితర విభాగాల్లో కుంకలమర్రును అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తామని చెప్పారు.ప్రజలతో సమిష్టిగా గ్రామాబి , వృద్ధిని ముందుకు తీసుకెళ్తామని ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి, కాసిం,మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు బంగారు బాబు, శేషయ్య, రాఘవయ్య, మణికంఠ, శ్రీనివాసరావు, శోభన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంకొల్లు ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి

**పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం : ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యం**



రాయల్ జర్నలిజం (ఇంకొల్లు) నవంబర్ 08 : ఇంకొల్లు నూతనంగా నిర్మించిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ను శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి ఆస్పత్రి యాజమాన్యం పూర్ణకుంభంతో వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆస్పత్రిలో పలు విభాగాలను ఎండి రమేష్ బాబు తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఇంకొల్లులో హాస్పిటల్ బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. గత అనేక దశాబ్దాలుగా ఆస్టర్ రమేష్ హాస్పటల్ సామాన్య ప్రజలకు సైతం కార్పొరేట్ సేవలందిస్తూ మనలను పొందినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిఎస్ఆర్ ఫండ్ కింద ఈ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాలలను ఆధునికరణ అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పోతిన రమేష్ బాబు మాట్లాడుతూ,"ఇంకొల్లు పరిసరాల్లో క్వాలిటీ మెడికల్ సర్వీసులు అవసరమని చాలా కాలంగా ప్రజలు కోరుకుంటున్నారు. ఆ అవసరాన్ని తీర్చేందుకు ఆధునిక పరికరాలు, అత్యవసర సేవలు, నిపుణుల వైద్య సేవలతో హాస్పిటల్‌ను విస్తరించాం. గ్రామీణ ప్రాంత ప్రజలకు సరసమైన ఖర్చుతో అత్యుత్తమ చికిత్స అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సూచనలు మేరకు సిఎస్ఆర్ ఫండ్ కింద ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు , నాయకులు నాయుడు హనుమంతరావు, కర్రి శ్రీనివాసరావు,





బోడెంపూడి సుబ్బారావు , సాంబయ్య,ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం మమత, కార్తిక్, భరత్,వైద్య బృందం పాల్గొన్నారు.

# కనకదాసు బోధనలను పోలీసు శాఖ మార్గదర్శకంగా తీసుకొని విధులకు కట్టుబడి సమాజసేవకు మరింత కృషి చేయాలి.... ఎస్పీ బి.ఉమామహేశ్వర్







రాజ్బీద్ జ్నూలిజం (ఖాపట్ల)ఌజుంబఖ్ 08 : ఖీకఖి కొుకదాణు జజీంతి ణందర్భ్ంగా ఆజీూ చ్విత్రపటానిక్చ పుష్పే జూాల్ణి ఘూ నాళి చీర్పించిు జ్లా వీణ్పి బి.ఉజూాజుహేశ్వఖ్ ఖీకఖి కొుకదాణు జజీంతి ణందర్భ్ంగా ఌజుంబఖ్ 8ు శ్కనీరాం ఉదజీం జ్లా దీళలీణు వ్రపదీూ కొుార్యాలజీర్దో ఏర్పాటు ఛణిూ ఖీకఖి కొుకదాణు చ్విత్రపటానిక్చ జ్లా వీణ్పి బి.ఉజూాజుహేశ్వఖ్ పూలజూాల్ణి ఘూ నాళ్ళులు చీర్పించారు. ఈ ణందర్భ్ంగా వీణ్పి జూాట్లాడుతూ, కర్ణాటక ర్యాష్ట్రం, హ్ఏరీ జ్లా ఖాద వ్రగాజుర్దో 1509 ణర్దో కొుకదాణు జన్మించాడని త్పలిదీూరు. చిన్న జుజీణ్దోన వీంతో విద్యాభ్యాణం ఛణి, ణజూాజాన్ని వివిదీ కోణాల్దో గజునించిు ఆజీూ, ఘూణింహ ఖళఖ్వితం, ాాజుదీర్యు చర్విత, ప్రూహు తూంగిణ్బ ్దాంట్చ కవిత్వాలు ాచించాడని పేర్కొన్నారు. తత్వజ్ఞానాన్ని ఖాజూర్యులకు చీర్షజుఖ్వా ణంగీతం, ఖాహిత్యంతో చీందించ్ుందుకు తు జీవితాన్ని చీంక్పతం ఛ్శ్డని విజురించారు. కొుకదాణు జుహతఖ్వ్రూ కవి, ఖీకుఖిడు, తతఖ్వేతఖి జుర్వాత్ కాకుండా, ణజూాజర్దో ణజూాత్వం, ణత్యం, దీర్మం కోణం నిరంతూం దీళాడిు జుహాజీుడని ఆజీూ త్పలిదీూరు. ణజూాజర్దో ఉన్న విజుక్షతలు, చీణజూాతలాు తొలగించడానిక్చ, ఖాజూాజిక ణజూాత్వాన్ని ఖ్థాపించడానిక్చ ఆజీూ చీందించిు వ్రమేణ చీజుూల్ఖ్యూదన్నారు. ఆజీూ ఖోదీులు వ్రపజ్లో ఖాంణ్కృతిక, ఆదీ్యాత్మిక చ్ఛతన్యాన్ని పెంద్దీందించాల్టిు చీజుణూాన్ని ణూచిణుఖిన్నాజీని, వ్రపతి క్కర్తూ జుంచి జ్యక్చఖిత్వాన్ని చీలజుర్చుకోలని చీన్నారు. దీళలీణు శ్ఖ కూడా కొుకదాణు ఖోదీులాు జుర్గదూతకంగా =ణుకొని, విదీులకు కట్టుబడి ణజూాజణేజ్దో జురింత కృణి ఛజీూల్టిు ఖాధ్యత ఉందని పేర్కొన్నారు. ఎ్డు ఆజీూ జజీంతి ణందర్భ్ంగా ఆ జుహాజీునిక్చ ఌజుణ్ణుజూ ంజలి ణజుర్పిణుఖిన్నాజుని త్పలిదీూరు. ఈ కార్యకజుర్దో ఏఆర్ డీవీణ్పి పి. విజజీ ఖారథి, బిణిఆర్బ ఇణ్స్ణుక్టూ ఆఖ్ చీహ్మద్ జ్రా, చీడ్మిన్ ఆఖ్ఐ జేక్ జుబ్బలుద్దీన్, తదితూ దీళలీణు చీదీకారులు, ణిబ్బంది ద్గ్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు నడిపేవారికి హెల్మెట్ తప్పనిసరి



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 08 : జిల్లా ఎస్పి ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ఎస్.ఐ విజయ్ కుమార్ ఆద్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రహదారి భద్రతకు సంబంధించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంద్బంగా పట్టణ ఎస్.ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, అతివేగంతో డ్రైవింగ్ చేయకూడదని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని ప్రజలకు సూచించారు. తగు జాగ్రత్తలు పాటించకపోవటం వలనే ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరియు పోలీస్ సిబ్బంది తో పాటు ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# కనకదాసు జయంతిని అన్ని జిల్లాలలో నిర్వహించాలన్న ఉత్తర్వులు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 08 : కనకదాసు చరిత్రను స్పూర్తిగా తీసుకొని బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. శనివారం, జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధికారులకు, కురుప సంఘ సభ్యులకు, ప్రజలకు భక్త కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కనకదాసు జయంతిని గొప్పగా నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనకదాసు జయంతిని అన్ని జిల్లాలలో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ మహానుభావుని యొక్క జీవిత చరిత్రను మనందరం తెలుసుకోగలుగుతున్నామని అన్నారు. కనకదాసు శ్రీకృష్ణునికి గొప్ప భక్తుడని ఆయన అన్నారు. కన్నడ సాహిత్యంను పురాతన, మధ్య, ఆధునిక సాహిత్యం గా 3 భాగాలుగా విడదీశారని ఆయన తెలిపారు. పురాతన కన్నడ సాహిత్యం చాలా కష్టతరమైనదని, అది ఎవరికీ అర్థం కాదని, దాన్ని ఎవరూ చదవలేరని, అర్థం చేసుకుని చదివిన వారు రాజుల వద్ద నుండి బహుమతులు పొందే వారిని ఆయన తెలిపారు. మధ్య కన్నడలో అవసరం లేని కొన్ని పదాలను, పద్యాలను తొలగించి రచనలు చేయడం ప్రారంభించారని ఆయన తెలిపారు. ఆధునిక కన్నడ లో ఇంకా సరళతరం చేయడమైనదని ఆయన అన్నారు. కన్నడ దాసులు, సర్వజ్ఞ అనే కవులు ఉండేవారని, వారు రాజుల ఆస్థానంలో వాడే సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లే వారిని ఆయన తెలిపారు. వీరు ఒక పల్లె నుండి మరో పల్లెకి వెళుతూ దాసులు సాహిత్య కీర్తనలు పాడుతూ గ్రామాలలోని ప్రజలకు, సమాజం గురించి అవగాహన కల్పిస్తూ వారిలో జ్ఞానాన్ని పెంచే వారని ఆయన అన్నారు. కనకదాసు భారతీయ తత్వవేత్త, సంగీతకారుడు, ఆధునిక కవి, స్వరకర్త అని ఆయన అన్నారు.కనకదాసు కర్ణాటక సంగీతం లో కన్నడ భాషలో రచించిన కీర్తనల వలన ఆయన ప్రాచుర్యం పొందారని ఆయన తెలిపారు. ఇతర హరిదాసుల్లాగే కనకదాసు కీర్తనల్లో సాధారణ కన్నడ భాషను ఉపయోగించే వారని ఆయన తెలిపారు. కనకదాసు పల్లె పల్లె లో దైవత్వము తెలుపుతూ చివరకు శ్రీకృష్ణుని దర్శనార్థమై ఉడిపికి చేరుకున్నారని, కనకదాసు తక్కువ కులంలో జన్మించినందున ఆలయ ప్రవేశం ఇవ్వలేదని ఆయన తెలిపారు. కనకదాసు పట్టువదలక గుడి బయట కూర్చుని భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ కీర్తనలు గానం చేశారని, ఆ విధంగా కొన్ని వారాల పాటు గుడి బయటనే సొంతంగా వంట వండుకొని తింటూ కాలం గడిపారని ఆయన తెలిపారు. ఆయన భక్తికి గుడి గోడ పగిలిపోయి శ్రీకృష్ణుని విగ్రహం కనకదాసు ఉన్న వైపుకు తిరిగిందని, ఆ పగులుగుండా కనకదాసు స్వామిని దర్శించుకున్నారని ఈ కారణంగానే ఉడిపి దేవాలయం తూర్పుముఖంగా ఉన్నప్పటికీ శ్రీకృష్ణుని విగ్రహం మాత్రం పడమర ముఖంగా ఉంటుందని ఆయన తెలిపారు. సమాజంలో చెడు ఎక్కువైపోయినప్పుడు భగవంతుడు ఎవరో ఒకరి రూపంలో వచ్చి ఆ చెడును తొలగించి మంచిని సమాజానికి అందిస్తారనే గొప్ప నమ్మకం కర్ణాటకలో ఎక్కువగా ఉండేదని ఆయన తెలిపారు. కన్నడ సాహిత్యంలో చాలా సరళమైన అందరికీ అర్థమయ్యే కనడాలో మంచి చెడు చెప్పిన కవిగా కనకదాసు కు మంచి పేరు ఉందని ఆయన తెలిపారు. కన్నడ సాహిత్యంలో సరళంగా కనకదాసు జయంతిని జరుపుకుంటూ అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన తెలిపారు. అప్పుడు కులం, ఇప్పుడు అధికారం తాండవిస్తుందని, అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారిని మర్యాదగా పలకరిస్తూ వారి సమస్యలను తీర్చినప్పుడు మంచి గుర్తింపు వస్తుందని ఆదిశగా అధికారులందరూ పనిచేసి బాపట్లను ఒక మంచి జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, కనకదాసు 1509వ సంవత్సరం నవంబర్ 6వ తేదీన కర్ణాటక రాష్ట్రంలో జన్మించారని ఆయన తెలిపారు. కనకదాసు సుమారు 100 సంవత్సరాలు జీవించారని ఆయన తెలిపారు. కనకదాసు అసలు పేరు తిమ్మప్ప అని ఆయన తెలిపారు. తిమ్మప్ప శ్రీకృష్ణునికి గొప్ప భక్తుడని, ఆ కాలంలో రాజు దగ్గర కోశాధికారిగా పనిచేసేవాడని ఆయన తెలిపారు. ఆయన డబ్బులో, భోగభాగ్యాలు అనుభవిస్తూ జీవితం గడుపుతున్నందున ఆయనను కనకదాసు అని పిలవటమైనదని ఆయన తెలిపారు. కనకదాసు బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేసిన వ్యక్తిని ఆయన అన్నారు. కనకదాసు యుద్ధాలు కూడా



చేసేవారిని, ఒక యుద్ధంలో అతను తీవ్రంగా గాయపడి భగవంతుని కృప వలన కోలుకొని, ఆధ్యాత్మిక వైపుకు వెళ్లారని ఆయన తెలిపారు. అప్పటినుండి దైవభక్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లారని, ప్రపంచానికి చాటి చెప్పారని ఆయన అన్నారు. వారు చేసిన కార్యక్రమాలను అనుసరించి అందరూ కూడా గొప్ప వ్యక్తులుగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వైద్య శాఖ అధికారి విజయమ్మ, పంచాయతీ అధికారి ప్రభాకర్, పిడి డ్రామా విజయలక్ష్మి, కురుప సంఘ సెక్రటరీ మర్రి నాగ శేషు, కురుప సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నా ఇలాఖాలో నా మాటే శాసనం..

## మద్యం వ్యాపారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి 'ఫత్వా'!



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్లీ తనదైన శైలిలో వార్తల్లోకి వచ్చారు. “నా రూటే సపరేట్.. నా లెక్క వేరే.. నా ఇలాఖాలో నేనే రాజు, నేనే మంత్రి” అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో చర్చనీయాం శంగా మారాయి. ఇప్పటివరకు అధికార యంత్రాంగంపై తన సూటి వ్యాఖ్యలతో, దూకుడు శైలితో హల్‌చల్ చేసిన రాజగోపాల్ రెడ్డి.. ఇప్పుడు మద్యం వ్యాపారులపై కొత్త ఫత్వా జారీ చేశారు.తాజాగా మునుగోడు నియోజకవర్గంలో నూతన వైన్ షాపులను దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులను ఎమ్మెల్యే తన వద్దకు పిలిపించి, వారికి కఠినమైన షరతులు విధించినట్లు సమాచారం. ఆయన నేరుగా చెప్పారట ు “మునుగోడులో రాష్ట్ర మద్యం పాలసీ కాదు, నా పాలసీ మాత్రమే అమలవుతుంది. నా లైన్ దాటితే సహించను” అని స్పష్టం చేశారట.రాజగోపాల్ రెడ్డి విధించిన షరతులు మూడు:మొదటిది ు వైన్ షాపులు ఉదయం 10 గంటలకు కాకుండా మధ్యాహ్నం 1 గంటకే తెరవాలి, రాత్రి 10 గంటలకు తప్పక మూసేయాలి.రెండవది ు పర్మిట్ రూమ్‌లు పగటిపూట మూసి ఉంచాలి, సాయంత్రం 5 గంటల నుంచి మాత్రమే తెరవాలి.మూడవది ు బెల్ట్ షాపులకు లిక్కర్ సరఫరా చేయకూడదు.ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంతేకాదు, మునుగోడు నియోజకవర్గంలోని 159 గ్రామాల్లో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు కూడా తెలిపారు. ఈ టీమ్స్ బెల్ట్ షాపులపై పర్యవేక్షణ చేస్తాయని, ఎవరైనా ఉల్లంఘిస్తే నేరుగా తన దగ్గరికి రిపోర్ట్ వస్తుందని ఎమ్మెల్యే చెప్పారట.ఇక రాజగోపాల్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా మద్యం దుర్వినియోగం, బెల్ట్ షాపుల నిర్మూలన పై ప్రత్యేక ఉద్యమం చేస్తున్నారు. తన నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్ షాపులను మూసివేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గత 20 నెలల్లో బెల్ట్ షాపులకి లిక్కర్ వెళ్లకుండా ఆపడం వల్ల మునుగోడులో మార్పు కనపడుతోందని ఆయన చెబుతున్నారు.“మునుగోడును తెలుగురాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలబెట్టాలి. రెండేళ్లలో మద్యపానాన్ని పూర్తిగా నియంత్రిస్తాం. దీనికి ప్రజలంతా సహకరించాలి” అని రాజగోపాల్ రెడ్డి తనదైన శైలిలో స్పష్టం చేశారు.మొత్తం మీద ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జారీ చేసిన ఈ “మద్యం ఫత్వా” మునుగోడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కొందరు ఆయన కఠిన నిర్ణయాలను అభినందిస్తుండగా, మరికొందరు ఇవి ప్రభుత్వాధికారాన్ని సవాల్ చేస్తున్న చర్యలుగా వ్యాఖ్యానిస్తున్నారు. కానీ రాజగోపాల్ రెడ్డి మాత్రం స్పష్టం చేస్తున్నారు ు “నా ఇలాఖాలో నా మాటే శాసనం!”

# ”దయచేసి ఆపేయండి.. మీ కాళ్లు పట్టుకుంటా”

## సామూహిక అత్యాచారం ఘటనపై విశాల్ భావోద్వేగ పోస్టు

తమిళ్ స్టార్ హీరో లివిశాల్లి తన యాక్షన్ పాత్రలతో మాత్రమే కాదు, సమాజానికి సంబంధించిన అంశాలపై స్పందిస్తూ కూడా తరచూ వార్తల్లో నిలుస్తారు. ఆయనకు తెలుగు రాష్ట్రాల్లో కూడా విశేషమైన అభిమాన వర్గం ఉంది. ఎన్నో విజయవంతమైన డబ్ సినిమాల ద్వారా విశాల్ పేరు తెలుగు ప్రేక్షకుల్లో బాగా పాపులర్ అయింది. ఇటీవల వరుసగా సినిమాలు చేస్తూనే, సౌత్ ఇండస్ట్రీ నటీనటుల సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. కానీ తాజాగా ఆయన చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.కోయంబత్తూరు విమానాశ్రయం సమీపంలో జరిగిన సామూహిక అత్యాచారం ఘటనపై విశాల్ గుండె ముక్కలైనట్లు స్పందించారు. ఓ కాలేజీ విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి కారు లో ప్రయాణిస్తుండగా, రాత్రి సమయంలో కారు ఆగిపోవడంతో ముగ్గురు దుండగులు దాడి చేసి ఆమెపై లైంగిక దాడి చేశారు. ఈ ఘోర సంఘటన తమిళనాడంతా సంచలనం సృష్టించింది. ఘటనపై పలువురు నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుండగా, విశాల్ మాత్రం మానవతా దృష్టితో స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో విశాల్ రాసిన పోస్ట్‌లో ఆయన అన్నారు %– % “లిదయచేసి ఆపేయండి.. మీ కాళ్లు పట్టుకుంటా. బాధితురాలు అర్ధరాత్రి బయట ఎందుకు తిరిగిందనే ప్రశ్నలు అడగడం మానండి. ఆమెను నిందించడం ఆపండి. ఈ దేశంలో మళ్లీ మళ్లీ ఇలాంటి అత్యాచారాలు జరుగుతున్నాయి. దీనిపై రాజకీయాలు చేయడం కాదు, నేరస్తులను వెంటనే శిక్షించండి. నేను వేడుకుంటున్నాను ు ఇలాంటి నేరాలకు మరణశిక్ష తప్పనిసరి చేయండిలి” అని ఆవేదనతో రాశారు.అంతేకాకుండా విశాల్ లినిర్భయ ఘటనను, అలాగే ఇటీవల 7 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి తల్లిని హత్య చేసిన నిందితుడిని నిర్దోషిగా విడుదల చేసిన తీర్పును గుర్తు చేస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



“ఇది లిలిసౌదీ అరేబియాలో జరిగితే ఊహించగలరా?లి అక్కడి చట్టాలు కఠినంగా ఉంటాయి, అందుకే ఇలాంటి నేరాలు దాదాపుగా జరగవు. మన దేశంలో మాత్రం దయ అనే పేరుతో న్యాయం ఆలస్యం అవుతోంది,” అని వ్యాఖ్యానించారు.అలాగే ఆయన దివంగత మాజీ ముఖ్యమంత్రి లిడాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డిలిను స్మరించుకుంటూ, “అలాంటి దారుణ సంఘటనలపై ఆయన తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు కూడా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ ఇలాంటి దృఢ నిర్ణయాలను తీసుకోవాల్సిన సమయం వచ్చింది,” అని విశాల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.సామాజిక బాధ్యతతో చేసిన విశాల్ ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు, సినీ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు ఆయన వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతున్నారు. “ఇలాంటి విషయాలపై సినీ తారలు బహిరంగంగా మాట్లాడటం సమాజానికి ఒక గొప్ప సందేశం” అంటూ నెటిజన్లు విశాల్‌ను అభినందిస్తున్నారు.

# ఎంజీబీఎస్ -ఫలక్‌నుమా మెట్రో ఎలైన్‌మెంట్.. వారసత్వ కట్టడాలకు ముప్పు, హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణపై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు వెళ్లే మెట్రో మార్గం అలైన్‌మెంట్ స్కెచ్‌ను సమర్పించాలని ఆదేశించింది. చారిత్రక కట్టడాలకు నష్టం వాటిల్లుతుందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేయగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు చేపడుతున్న కారిడార్-4 మెట్రో మార్గం అలైన్‌మెంట్ స్కెచ్‌ను సమర్పించాలని మెట్రో రైలు అధికారులను కోర్టు ఆదేశించింది. ఈ స్కెచ్‌లో మార్గంలో ఉన్న అన్ని చారిత్రక కట్టడాలు, రోడ్డు కూడళ్లు, ఓవర్‌హెడ్ నిర్మాణాలు స్పష్టంగా గుర్తించాలని ధర్మాసనం సూచించింది.చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్.. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (%ఇూాజౌఖీ%) అధ్యక్షుడు మహమ్మద్ రహీం ఖాన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టింది. ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ వరకు చేపట్టే మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన అన్ని పనులను తక్షణమే నిలిపివేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు.పిటిషనర్ తరపు న్యాయవాది రామారావు వాదిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్న మెట్రో పనుల వల్ల చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురానీ హవేలీ, దారుల్ షిఫా, అజాఖానా-ఏ-జెహ్రా, ఇమాద్ మసీదు, మొఘల్‌పురా సమాధులు వంటి అనేక వారసత్వ కట్టడాలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని కోర్టుకు తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ మినహా, ప్రతివాదులెవరూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయలేదని కాబట్టి నిర్మాణ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆయన అభ్యర్థించారు.మెట్రో అధికారుల తరపున అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు హాజరై తాము రూపొందించిన అలైన్‌మెంట్ స్కెచ్ వల్ల చారిత్రక కట్టడాలకు ఎలాంటి భంగం కలగదని హామీ ఇచ్చారు. ఈ మార్గం మసీదులు, దర్గాలు, ఈద్గాలు వంటి కొన్ని మత, చారిత్రక నిర్మాణాల పైనుంచి వెళుతున్నప్పటికీ వాటితో ఎలాంటి ప్రత్యక్ష ప్రభావం లేదా భౌతిక సంబంధం ఉండదని వివరించారు. కేవలం ఒక నిర్మాణానికి మాత్రమే ప్రత్యేక పరిశీలన అవసరమవుతుందని దాని కోసం కేంద్రం, కోర్టు నుంచి అనుమతి కోరతామని ఆయన తెలిపారు.ఇరుపక్షాల వాదనలు విన్న బెంచ్.. తదుపరి విచారణకు ముందు మెట్రో అలైన్‌మెంట్ స్కెచ్‌ను సమర్పించాలని ఆదేశించింది. అలైన్‌మెంట్ పరిశీలన కోసం అడ్వకేట్ కమిషనర్‌ను నియమించాలన్న పిటిషనర్ అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. ఈ అంశంపై తదుపరి విచారణను డిసెంబర్ 18కి వాయిదా వేసింది.

## రోడ్డు పక్కన వేల సంఖ్యలో నాటు కోళ్లు..




హైదరాబాద్: తాజాగా హనుమకొండ జిల్లాలో ఒక వింత సంఘటన వెలుగులోకి వచ్చింది. ఎక్కడ నుంచి వచ్చాయో.. ఎలా వచ్చాయో తెలియదు కానీ.. శనివారం నాడు ఎల్కతుర్తి, సిద్ధిపేట జాతీయ రహదారి వెంబడి వేల కొద్ది నాటుకోళ్లు దర్శనం ఇచ్చాయి. దీని గురించి పరసర గ్రామాల ప్రజలకు తెలిసింది. అసలే నాటు కోడి అంటే ప్రాణాలిస్తారు. అలాంటిది రోడ్డు పక్కన పడేశారంటే చికెన్ లవర్స్ ఆగుతారా.. వెంటనే అక్కడకు వచ్చి అందినకాడికి నాటు కోళ్లను దొరకపట్టుకుని.. చక్కా పోయారు. అరే ఈ కోళ్లు ఇక్కడకు ఎలా వచ్చాయి.. వీటికి ఏమైనా రోగం వచ్చిందా.. ఎందుకు పడేశారు అని ఒక్కరు కూడా ఆలోచించలేదు. నాన్ వెజ్ లవర్స్ ఎక్కువగా ఇష్టపడే వాటి జాబితాల్లో నాటుకోడి ముందు వరుసలో ఉంటుంది. నగరాలు, పట్టణాల్లో నాటు కోళ్లు దొరకడం చాలా అరుదు. ఒకవేళ దొరికినా.. వాటి ధర మటన్‌తో పోటీ పడుతుంటుంది. గ్రామాల్లోనే కిలో నాటుకోడి ధర సుమారు 500 రూపాయల వరకు ఉంది. ఒకప్పుడు ప్రతి ఇంట్లో కోళ్లు పెంచేవారు. కానీ ఇప్పుడు పక్కా ఇళ్లు కావడంతో చాలా మంది కోళ్ల పెంపకంపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వ్యాపారస్తులు మాత్రమే షెడ్లలో కోళ్లను పెంచుతున్నారు. ఫలితంగా నాటు కోడి ధర కొండెక్కింది. దీంతో చాలా మంది నాటు కోడిని తినడమే మానేశారు. మరి అలాంటి వారికి నాటుకోళ్లు ఫ్రీగా దొరికితే ఊరుకుంటారా.. లేదు కదా. తాజాగా తెలంగాణలో ఇదే సీన్ కనిపించింది. హైవే పక్కన వేలాది నాటుకోళ్లు దర్శనం ఇచ్చాయి. ఇంకేముంది దీని గురించి తెలుసుకున్న జనాలు.. అక్కడకు వచ్చి అందినకాడికి కోళ్లను సంచుల్లో వేసుకుని పరుగులు తీశారు. ఆ వివరాలు.. హనుమకొండ జిల్లాలో శనివారం నాడు ఈ సంఘటన వెలుగు చూసింది. ఎలా వచ్చాయో.. ఎక్కడ నుంచి వచ్చాయో తెలియదు కానీ.. హైవే పక్కన వేల సంఖ్యలో నాటుకోళ్లు ప్రత్యక్షం అయ్యాయి. ఈ వార్త కాస్త క్షణాల వ్యవధిలోనే పరిసర గ్రామ ప్రాంతాల ప్రజలకు తెలిసింద్ది. ఇంకేముందు సంచులు తీసుకుని మరి ఎగబడ్డారు. అందిన కాడికి కోళ్లను చేత పట్టుకుని అక్కడ నుంచి జంప్ అయ్యారు.హనుమకొండలో ఎల్కతుర్తి- సిద్ధిపేట జాతీయ రహదారి పక్కన శనివారం ఉదయం వేల సంఖ్యలో నాటు కోళ్లు ప్రత్యక్షం అయ్యాయి. దారిన పోయే వారి ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు ఈ వార్త తెలిసింది. దీంతో కోళ్లను దక్కించేందుకు జనం పరుగులు తీశారు. కొందరు ఒకటి, రెండు కోళ్లతో సరిపెట్టుకోగా.. చాలా మంది మాత్రం సంచులు తీసుకుని వచ్చి పదుల సంఖ్యలో కోళ్లను తీసుకుని అక్కడ నుంచి జంప్ అయ్యారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఇలా హైవే పక్కన వేల సంఖ్యలో నాటు కోళ్లను వదిలేసి వెళ్లారని అంటున్నారు.సుమారు రెండు వేల నాటు కోళ్లను వదిలేసి వెళ్లారని స్థానికులు తెలిపారు. మరి ఇంత పెద్ద సంఖ్యలో నాటు కోళ్లను ఎందుకు ఇక్కడ వదిలేసి వెళ్లారు.. ఎవరు వదిలేసి వెళ్లారు.. వీటికేమైనా ఇన్ఫెక్షన్ సోకిందా.. అందుకే కోళ్ల ఫామ్ నిర్వాహకులు ఇలా కోళ్లను రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారా.. వీటిని తింటే అనారోగ్యం పాలవుతామా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా.. మరి కొందు మాత్రం.. మా ఇంట్లో ఈరోజు నాటు కోడి పండగ అని సంబరపడుతున్నారు.

## ఉద్యోగుల ఖిల్లా ఈ సరంపేట తండా..

హైదరాబాద్: నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని సరంపేట తండా.. చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. 230 మంది ఓటర్లున్న ఈ తండాలో 190 మంది ఉద్యోగులున్నారు. వీరిలో 120 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ తండా, చదువు విలువను గుర్తించి, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల దిశగా ప్రోత్సహించింది. కొన్ని కుటుంబాల్లో ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కూడా ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఉండటం నిజంగా విశేషం.ప్రభుత్వం ఉద్యోగం.. మాట వినిపిస్తే చాలా నిరుద్యోగులు ఆశగా చూస్తారు. నూటికి 90 మంది యువత ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా ఏళ్లతరబడి ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే మనం ఎంత కష్టపడ్డా.. చివరకు ఎంతో కొంత అదృష్టం లేకపోతే ఉద్యోగం రావడం కల్ల. ఒకప్పుడు ఊరిలో ఒకరో, ఇద్దరో ప్రభుత్వ ఉద్యోగులు ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. గ్రామాల్లో కూడా పదుల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు కనిపిస్తున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు కూడా ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తున్నారు. ఈ క్రమంలో ఓ తండా గురించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అక్కడ 230 మంది ఓటర్లు ఉంటే.. సుమారు 80 శాతం మంది అంటే 190 మంది ఉద్యోగులు ఉన్నారు. మరో ఆశ్చర్యకరమైన అంశం ఏంటంటే.. వీరిలో 120 మంది ప్రభుత్వ ఉద్యోగులు కావడం విశేషం. ఆ తండా వివరాలు..ఆ తండాలో 76 ఇళ్లు ఉండగా.. మొత్తం 230 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 190 మంది వరకు ఉద్యోగులున్నారు. వీరిలో 120 మంది ప్రభుత్వ ఉద్యోగులు కావడం గమనార్హం. ఇంతకు ఇది ఏ తండా అంటే.. అదే నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని సరంపేట తండా. ఒకప్పుడు ఈ తండాలో ఉండే వారికి జీవనాధారం వ్యవసాయమే. అయితే ఆ తల్లిదండ్రులకు చదువు విలువ బాగా తెలుసు. అందుకే ఎంత కష్టమైనా సరే.. తమ పిల్లలను బాగా చదివించాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గట్టుగానే.. ఈ తండా పిల్లలు కూడా తల్లిదండ్రులతో పాటు వ్యవసాయ పనులకు వెళ్తూ, చదువుకునే వారు.ఆ తర్వాత ఉన్నత విద్య కోసం మర్రిగూడ, హైదరాబాద్ వచ్చారు కొందరు. ఈక్రమంలో 1968లో తొలిసారి తండా వాసి ఒకరు ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఆయనే మూడావత్ జగారం. అతడు సర్కార్ టీచర్ ఉద్యోగం సాధించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తండాలోని మిగతా వారు.. ప్రభుత్వ ఉద్యోగం సాధించే దిశగా అడగులు వేశారు. అలా తండాలో ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం తండాలో 230 మంది ఓటర్లుంటే అందులో 120 మంది ప్రభుత్వ, 70 మంది వరకు ప్రైవేటు ఉద్యోగాలు ఉన్నారు. మిగతా వారు వ్యవసాయం, వ్యాపారాలు చేస్తున్నారు.తండాలోని కొన్ని ఇళ్లలో ఒక్కో ఇంటి నుంచి ఇద్దరు, ముగ్గురు కూడా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులూ ఉన్నారంటే అతిశయోక్తి కాదు. కొందరు పదవీ విరమణ పొందారు. తండా వాసులు.. జిల్లా స్థాయి అధికారి నుంచి నాలుగో తరగతి ఉద్యోగి వరకు.. వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. వీరంతా వేర్వేరు ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే వీరంతా ప్రతి సంవత్సరం దసరా, ఇతర పండగల సందర్భాల్లో గ్రామానికి వచ్చి అంతా కలిసి సంతోషంగా పండుగ జరుపుకుంటారు. పల్లె అంటే కేవలం వ్యవసాయం మాత్రమే గుర్తొచ్చే పరిస్థితుల్లో ఈ ఊరు కొలువుల ఖిల్లాగా మారడం నిజంగా విశేషం అంటున్నారు.

## ఏపీఎస్‌ఆర్టీసీ టికెట్ల బుకింగ్ చాలా ఈజీ.. గూగుల్ మ్యాప్స్ ఉంటే చాలు, ఎలాగంటే




ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త. ఇక గూగుల్ మ్యాప్స్ నుంచే నేరుగా బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. గూగుల్ మ్యాప్స్‌లో రూట్ సెర్చ్ చేస్తే ఆర్టీసీ బస్సుల వివరాలు, సమయాలు కనిపిస్తాయి. అక్కడి నుంచే టికెట్ బుకింగ్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. విజయవాడ-హైదరాబాద్ మార్గంలో విజయవంతమైన ట్రయల్ రన్ తర్వాత ఈ సేవలు త్వరలో అన్ని రూట్లలో ప్రారంభం కానున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ టికెట్ బుకింగ్‌కు సంబంధించి సరికొత్త విధానాన్ని తీసుకొస్తోంది. గూగుల్ మ్యాప్స్ సాయంతో ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల టికెట్లను నేరుగా బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ఏపీఎస్‌ఆర్టీసీ గూగుల్‌కు అవసరమైన సమాచారాన్ని అందించింది. ప్రస్తుతం బస్టాండ్ కౌంటర్లు, ఏజెంట్లు, ఆర్టీసీ వెబ్‌సైట్, యాప్‌లలో టికెట్ బుకింగ్ సౌకర్యం ఉండగా, ఇప్పుడు గూగుల్ మ్యాప్స్ ద్వారా కూడా ప్రయాణికులు సులభంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఈ కొత్త సదుపాయం ద్వారా ప్రయాణికులు గూగుల్ మ్యాప్స్‌లో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే మార్గాన్ని సెర్చ్ చేసినప్పుడు.. ఆ రూట్‌లో నడిచే ఆర్టీసీ రిజర్వేషన్ బస్సుల వివరాలు కనిపిస్తాయి. వాటితో పాటు అక్కడి నుంచే టికెట్ బుక్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తారు. ఇది ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇప్పటివరకు ఆర్టీసీ టికెట్లను బుక్ చేసుకోవడానికి బస్టాండ్లలోని కౌంట ర్లకు వెళ్లడం, ఏజెంట్ల ద్వారా తీసుకోవడం, లేదా ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్, యాప్‌ను ఉపయోగించడం వంటి మార్గాలు ఉండేవి. ఇప్పుడు గూగుల్ మ్యాప్స్ ఇంటిగ్రేషన్‌తో, ప్రయాణ ప్రణాళికతో పాటు టికెట్ బుకింగ్ కూడా ఒకే చోట పూర్తవుతుంది. ఏపీఎస్‌ఆర్టీసీ ఈ కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తేవడానికి గూగుల్‌తో కలిసి పనిచేస్తోంది. దీనివల్ల ఆర్టీసీ సేవలు మరింత మందికి చేరువవుతాయి. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సులభంగా ప్లాన్ చేసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. గూగుల్ మ్యాప్స్‌లో ఎక్కడికైనా వెళ్లాలనుకుంటే, ఆ మార్గంలో ప్రయాణానికి ఎంత సమయం పడుతుందో సులభంగా తెలుసుకోవచ్చు. ముఖ్యంగా బస్సు ప్రయాణానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇప్పుడు గూగుల్ మ్యాప్స్‌లోనే అందుబాటులోకి వచ్చింది. గూగుల్ మ్యాప్స్‌లో విజయవాడ నుంచి విశాఖపట్నం అని టైప్ చేస్తే, ఆ రెండు నగరాల మధ్య దూరం ఎంత, బైక్, కారు, బస్సు, రైళ్లలో ప్రయాణించడానికి ఎంత సమయం పడుతుందనే వివరాలు జీటీఎస్ఎఫ్ ద్వారా కనిపిస్తాయి. ఇది ప్రయాణ సమయాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది.ఇందులో బస్సు సింబల్‌పై క్లిక్ చేస్తే, విజయవాడ నుంచి విశాఖపట్నానికి ఎన్ని ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నాయి, అవి ఏ సమయాల్లో బయలుదేరతాయి, ఎన్ని గంటల్లో గమ్యాన్ని చేరుకుంటాయనే పూర్తి వివరాలు తెలుస్తాయి. ఆ బస్సు వివరాలపై క్లిక్ చేస్తే, నేరుగా ఆర్టీసీ వెబ్‌సైట్‌లోకి తీసుకెళ్తుంది. అక్కడ మీరు టికెట్ బుక్ చేసుకొని, ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించవచ్చు. ఇది ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఆర్టీసీ అధికారులు, గూగుల్ ప్రతినిధులు కలిసి చర్చించి, ప్రయోగాత్మకంగా విజయవాడ-హైదరాబాద్ మార్గంలో ఈ సేవలను అమలు చేశారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావడంతో, భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో ఈ సేవలను విస్తరించే అవకాశం ఉంది.ఈ మేరకు ట్రయల్ రన్ నిర్వహించారు.. కొద్ది రోజులపాటు ఈ విధానాన్ని పరిశీలించారు. టికెట్స్ బుకింగ్స్ విజయవంతం అయ్యింది.. మూడు నెలల క్రితం పూర్తయ్యింది. ఈ విధానం అమలు చేసేందుకు ఆర్టీసీ రిజర్వేషన్ సదుపాయం ఉన్న ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్ సర్వీసుల వివరాలు గూగుల్‌కు అందజేశారు. గూగుల్ సంస్థ బస్సుల రూట్లలోని ప్రతి బస్టాప్ వద్ద ఉన్న ఖచ్చితమైన స్థానాలను (లాటిట్యూడ్, లాంగిట్యూడ్) పరిశీలించింది. ఈ పరిశీలనను “ఆడిట్ టెస్ట్” అంటారు. ఈ పరీక్ష మూడు రోజుల క్రితం పూర్తయి, గూగుల్ ఆమోదం పొందింది. గూగుల్ మ్యాప్స్ యాప్ ఉపయోగించి, బస్సు టికెట్లను సులభంగా బుక్ చేసుకోవచ్చు. ఈ సదుపాయం వారంలో అన్ని బస్సు రూట్లలో అందుబాటులోకి రానుంది. దీనివల్ల ప్రయాణికులు తమ ప్రయాణాలను మరింత సులభంగా ప్లాన్ చేసుకోవచ్చు.

## తెలంగాణకు షాక్.. ఏపీలో ఆ కంపెనీ పెట్టుబడి..

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి వచ్చింది. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ రూ.5,942 కోట్లతో తిరుపతి జిల్లాలో సోలార్ సెల్, ఇంగోట్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీనివల్ల 3,500 మందికి ఉపాధి లభించనుంది. పోర్టుకు దగ్గరగా ఉండటం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఈ పెట్టుబడికి దోహదపడ్డాయి. రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి ఇది ఎంతో మేలు చేస్తుంది.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు క్యూ కడుతున్నాయి.. పలు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటున్నాయి. తాజాగా ఏపీకి మరో భారీ పెట్టుబడి వచ్చింది.. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్రంలో ఏకంగా రూ.5,942 కోట్ల భారీ పెట్టుబడికి ముందుకు వచ్చింది. ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ 5 గిగావాట్ల సిలికాన్ ఇంగోట్, 4 గిగావాట్ల టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి జిల్లా నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది. ఈ పెట్టుబడి ద్వారా సుమారు 3,500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ మేరకు సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ అవసరమైన 269 ఎకరాల భూములను ఏపీఐఐసీ ద్వారా అతి తక్కువ సమయంలో కేటాయించారు. 2024 అక్టోబర్‌లో సంస్థతో చర్చలు ప్రారంభించి, 2025 ఫిబ్రవరి నాటికి భూములు కేటాయించడం విశేషం. అంతేకాదు పోర్టుకు సమీపంలో ఉండటం, ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలు ఈ యూనిట్ రాష్ట్రానికి రావడానికి దోహదపడ్డాయి. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని మంత్రి లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో ప్లాంట్ సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు విస్తరించాలనే ప్రణాళిక కూడా ఉంది.దేశంలోనే రెండో అతిపెద్ద సోలార్ సెల్, మాడ్యూళ్ల తయారీ సంస్థ రాష్ట్రానికి రావడం గర్వకారణమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాగతం పలుకుతోంది అన్నార. రాష్ట్రంలోని యువతకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉపాధి అవకాశాలను ఈ సంస్థ కల్పిస్తుందన్నారు. సిలికాన్ ఇంగోట్



అంటే, సోలార్ ప్యానెల్స్ తయారీకి ఉపయోగించే సిలికాన్ ముడి పదార్థం. టాప్‌కాన్ సోలార్ సెల్ అనేది, మరింత సమర్థవంతంగా సూర్యరశ్మిని విద్యుత్‌గా మార్చే ఒక రకం సోలార్ సెల్ టెక్నాలజీ. ఈ యూనిట్ ఏర్పాటుతో, ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ రంగంలో మరింత ముందుకు దూసుకుపోనుంది.

## ఆలయాల్లో భక్తులు క్యూ లైన్‌లలో నిలబడక్కర్లేదు.. మొబైల్‌తో జస్ట్ స్కాన్ చేస్తే చాలు.. డబ్బులు లేకపోయినా పర్లేదు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కరూర్ వైశ్యా బ్యాంకు సహకారంతో వంద కియోస్క్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా దర్శనం, సేవల టికెట్లను నేరుగా కొనుగోలు చేయవచ్చు. క్యూలైన్లలో నిలబడే అవసరం లేకుండా, డిజిటల్ చెల్లింపులతో టికెట్లు పొందవచ్చు. ఈ కొత్త సదుపాయం భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన ఆలయాలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల సౌకర్యార్థం వంద కియోస్క్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కరూర్ వైశ్యా బ్యాంకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఈ కియోస్క్‌లను ఉచితంగా అందిస్తోంది. టచ్‌స్క్రీన్‌తో కూడిన ఈ కియోస్క్‌ల ద్వారా భక్తులు నేరుగా దర్శనం, సేవల టికెట్లను కొనుగోలు చేయొచ్చు. ఈ కొత్త కియోస్క్‌లు భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటాయి. ఇకపై క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా, తమకు కావలసిన దర్శనం, సేవల టికెట్లను నేరుగా ఈ టచ్‌స్క్రీన్ కియోస్క్‌ల ద్వారా కొనుక్కోవచ్చు. భక్తులు తమకు ఎన్ని టికెట్లు అవసరమో ఎంచుకుని, ఆన్‌లైన్‌లో లేదా డిజిటల్ పద్ధతుల్లో డబ్బు చెల్లిస్తే చాలు, వెంటనే టికెట్లు వారి చేతికి వస్తాయి.



దీనివల్ల ఆలయాల నిర్వహణపై భారం తగ్గుతుంది. ఈ కియోస్క్ మెషిన్ల ఇన్‌స్టలేషన్, నిర్వహణ కూడా కరూర్ వైశ్యా బ్యాంక్ చూసుకోనుంది.ఈ కియోస్క్ మెషిన్లను రాష్ట్రంలో ప్రధాన ఆలయాలైన విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం, సింహాచలం, శ్రీకాళహస్తి, అన్నవరం, ద్వారకాతిరుమల, కాణిపాకం దేవాలయాల్లో 8 చొప్పున వీటిని ఏర్పాటు చేస్తారు. పెనుగంచిప్రోలు, మోపిదేవి, అరసవిల్లి, మహానంది, కదిరి లక్ష్మీనరసింహస్వామి, విశాఖ కనకమహాలక్ష్మి, వాడపల్లి, పెదకాకాని, తలుపులమ్మ, పెంచలకోన, తలకోన, ఈరన్న స్వామి, బేతంచెర్ల మద్దిలేటి నరసింహస్వామి, కసాపురం ఆంజనేయస్వామి, బోయకొండ గంగమ్మ ఆలయాల్లో మూడు చొప్పున కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఈ కియోస్క్ మెషిన్ల ద్వారా భక్తులు చేసిన డిజిటల్ చెల్లింపు డబ్బులు ఒక బ్యాంక్ అకౌంట్‌లో జమయ్యేలా ప్లాన్ చేశారు. దీనికోసం ఆయా ఆలయాల పేరుతో ఈవోలు కరూర్ వైశ్యా బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయ్యాలని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశించారు.ఇప్పటికే తిరుమలలో కియోస్క్ మెషిన్లను ఉపయోగిస్తున్నారు. అన్నప్రసాద వితరణ కేంద్రంలో భక్తులు విరాళాలు అందజేసేందుకు ఈ కియోస్క్ మెషిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. అంతేకాదు లడ్డూ విక్రయాల కోసం కూడా కియోస్క్ మెషిన్లను ఏర్పాటు చేస్తున్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా వీటిని తీసుకొస్తున్నారు. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో అందబాటులోకి తీసుకురానున్నారు.

# పేరుకు ఆర్ఎంపీ.. చేసే పనులు ఇవా..!



హైదరాబాద్: ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలంలో ఆర్ఎంపీ ఒకరు యువతిపై లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్ పాల్పడటం కలకలం రేపింది. ఎన్కూరు గ్రామంలో పనిచేస్తున్న ఆ ఆర్ఎంపీ, పరిచయం ఏర్పర్చుకుని సన్నిహిత ఫోటోలు తీసుకున్నాడు. ఆ ఫోటోలను అడ్డం పెట్టుకుని పెళ్లి చేసుకోవాలని లేదా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక రేలకాయలపల్లి యువతి కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై గోపి ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఖమ్మం జిల్లా పరిధిలోని కారేపల్లి మండలం లో లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్ కేసు ఒకటి వెలుగులోకి వచ్చింది. రేలకాయలపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి, ఎన్కూరు గ్రామానికి చెందిన ఒక ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్) పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాలు, యువతి ఫిర్యాదు ప్రకారం.. నిందితుడైన ఆర్ఎంపీ కొంతకాలంగా ఎన్కూరు గ్రామంలోనే తన వృత్తిని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే.. బాధితురాలైన యువతితో అతనికి పరిచయం ఏర్పడింది. వృత్తిపరమైన పరిచయాన్ని అడ్డుపెట్టుకుని, ఆ ఆర్ఎంపీ యువతితో సన్నిహితంగా ఉంటూ అభ్యంతరకరమైన ఫోటోలు, వీడియోలు తీసుకున్నట్లు తెలుస్తోంది. యువతి అతన్ని నమ్మడమే ఈ దురాఘతానికి కారణమైంది. ఆ ఫోటోలను అడ్డం పెట్టుకుని, ఆ ఆర్ఎంపీ కొంతకాలంగా ఆ యువతిని పెళ్లి చేసుకోవాలని తీవ్రంగా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. ఆమె నిరాకరించినట్లయితే.. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఆర్ఎంపీ వేధింపులు హద్దు మీరడంతో.. ఆ వేధింపులను తట్టుకోలేకపోయిన బాధితురాలు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వక ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన కారేపల్లి ఎస్సై గోపి ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు. నిందితుడిపై లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్ , ఐటీ చట్టాల కింద కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఈ ఘటనతో రేలకాయలపల్లి, ఎన్కూరు గ్రామాల్లోని ప్రజలు.. ముఖ్యంగా యువతులు, మహిళలు తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య వృత్తిలో ఉండి ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన ఆర్ఎంపీపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సై గోపి బృందం ఇప్పటికే నిందితుడిని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. సైబర్ నేరాలు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో.. అపరిచితులతో సన్నిహితంగా ఉండే ముందు యువతులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. ఇలాంటి బ్లాక్ మెయిల్ ఉదంతాలు జరిగినప్పుడు.. భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు, మహిళా సంఘాల నాయకులు యువతులకు సూచిస్తున్నారు. ఈ కేసులో ఆర్ఎంపీపై కఠిన చర్యలు తీసుకుంటేనే.. ఇతరులు ఇలాంటి నేరాలకు పాల్పడకుండా ఉంటారని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# తేదీలొచ్చాయ్: ఇక.. రణరంగమే



న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిదశ పోలింగ్ ముగిసింది. రికార్డు స్థాయిలో 65.08 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడానికి తెల్లవారు జాము నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి నిల్చున్నారు. ఇక చివరిదైన రెండో విడత పోలింగ్ ఈ నెల 11వ జరుగనుంది. 14వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితం.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ భవితవ్యాన్ని ఖరారు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎన్డీఏ గెలిస్తే.. ముందుగా అనుకున్నట్టే 2027లో జమిలి ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ దిశగానే కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోన్నట్లు తెలుస్తోంది. 2027 ఫిబ్రవరి నుంచి ఆరు నెలల్లో విడతల వారీగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జమిలి ఎన్నికలను నిర్వహించేలా కేంద్రం చర్యలు తీసుకుంటోన్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల మధ్య పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు వెలువడ్డాయి. డిసెంబర్ 1వ తేదీన పార్లమెంట్ ఉభయసభలు సమావేశం కానున్నాయి. 19వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉంది. బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చర్చించిన అనంతరం ఎన్ని రోజుల పాటు లోక్ సభ, రాజ్యసభ సమావేశాలను కొనసాగించాలనేది నిర్ధారిస్తారు. గరిష్టంగా 19వ తేదీ వరకు ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలు కొనసాగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ విషయాన్ని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను తన అధికారిక ఎక్స్ అకౌంట్ లో పోస్ట్ చేశారు. ఈ సమావేశాలు సజావుగా సాగడానికి అన్ని పార్టీల సభ్యులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ- బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ పార్లమెంట్ సమావేశాలపై తీవ్ర ప్రభావం చూపుతాయనే అంచనాలు ఉన్నాయి. ఎన్డీఏ గెలిస్తే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు, దానికి సంబంధించిన పూర్వాపరాల గురించి ఉభయ సభల్లో ప్రస్తావించే అవకాశాలు లేకపోలేదు. రాష్ట్రీయ జనతాదళ్- కాంగ్రెస్ సారథ్యంలోని మహాకూటమి విజయం సాధించితే.. సభలో ప్రతిపక్షాల స్వరం గణనీయంగా పెరుగుతుంది. అధికార పక్షాన్ని మరింత ఎడగడతాయి.

# తెలంగాణ సర్కార్ బడుల్లో యూకేజీ విద్య.. 9,800 మందికి కొత్తగా ఉద్యోగాలు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్యతరగతి చిన్నారుల కోసం ప్రీ-ప్రైమరీ విద్యను విస్తరించాలని నిర్ణయించింది. 2026-27 నాటికి 4,900 అదనపు ప్రభుత్వ పాఠశాలల్లో యూకేజీ తరగతులు ప్రారంభించనుంది. ఈ విస్తరణతో స్థానిక చదువుకున్న మహిళలకు ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. తెలంగాణలోని పేద, మధ్యతరగతి చిన్నారులకు నాణ్యమైన విద్యను ప్రాథమిక స్థాయి నుంచే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాబోయే విద్యా సంవత్సరం 2026-27 నాటికి ప్రీ-ప్రైమరీ విద్యను రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించాలని విద్యాశాఖ ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయించి ంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో వెయ్యి ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య పేరిట యూకేజీ తరగతులను ప్రారంభించి ప్రభుత్వం మంచి స్పందనను పొందింది. ఈ విజయం స్ఫూర్తితో.. వచ్చే ఏడాది మరింత దూకుడుగా వ్యవహరించి అదనంగా 4,900 పాఠశాలల్లో ఈ తరగతులను ప్రారంభించేందుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ విస్తరణతో రాష్ట్రంలోని మొత్తం 5,900 ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు ప్రాథమిక విద్య అందనుంది. ఈ బృహత్తర కార్యక్రమం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తోంది. ఒక్కో పాఠశాలలో యూకేజీ తరగతి కోసం ఒక అనుభవజ్ఞుడైన టీచర్ (ఇన్‌స్ట్రక్టర్)తో పాటు ఒక ఆయాను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే, రాబోయే విద్యా సంవత్సరంలో ఈ 4,900 పాఠశాలల్లో దాదాపు 9,800 మందికి చిన్న స్థాయి ఉద్యోగాలు దక్కనున్నాయి. ఈ నియామకాలు ప్రధానంగా స్థానిక మహిళలకు ఉపాధిని కల్పించనున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం యూకేజీ (నాలుగేళ్లు నిండిన పిల్లలు) నుంచి మాత్రమే తరగతులు నడుస్తున్నాయి. అయితే రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యతను పెంచాలంటే నర్సరీతోపాటు ఎల్‌కేజీని కూడా అందుబాటులోకి తీసుకురావాలని కొందరు ప్రముఖ విద్యావేత్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో ఈ తరగతులను కూడా ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు సూచనప్రాయంగా తెలిపారు. తెలం గాణలో మొత్తం 12,700 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలన్నింటినీ కవర్ చేసే విధంగా దశల వారీగా ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షా నిధులు, పీఎం శ్రీ పథకం, ప్రభుత్వ పాఠశాలల కింద మొత్తం 1,362 బడుల్లో పూర్వ ప్రాథమిక తరగతులు నడుస్తున్నాయి. ఈ పాఠశాలల్లో ఇప్పటికే సుమారు 8,976 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. దీనికోసం ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.35.77 కోట్లు నిధులు విడుదలయ్యాయి. రాబోయే విస్తరణ కార్యక్రమం ద్వారా తెలంగాణలో ప్రభుత్వ విద్య పునాది పటిష్టమై, మారుమూల ప్రాంతాల్లోని చిన్నారులు సైతం మెరుగైన విద్యను పొందే అవకాశం ఏర్పడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి అలర్ట్.. వారికి రేషన్ బంద్, కార్డులు కూడా రద్దు



హైదరాబాద్: నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, లంచాల కారణంగా అనర్హులకు సైతం తెల్ల రేషన్ కార్డులు కేటాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అర్హులైన పేదల కంటే లక్షకు పైగా ఎక్కువ కుటుంబాలకు కార్డులు మంజూరు కావడం దీనికి నిదర్శనం. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను.. ఎన్నికల హామీలో భాగంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రారంభించింది. కొత్త కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించడంతో పాటు, పాత కార్డుల్లో అదనపు పేర్ల నమోదుకు కూడా అవకాశం కల్పించింది. అయితే కొన్ని చోట్ల అనర్హులు కూడా అక్రమంగా కార్డులు పొందారు. నిజామాబాద్ జిల్లా అర్బన్ ప్రాంతంలో కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, కొందరు ఉద్యోగుల వసూళ్ల కారణంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులను పక్కనపెట్టి.. ఆర్థికంగా స్థితిమంతులైన అనర్హులకు సైతం కొత్త 'ఆహార భద్రత' కార్డులు కేటాయించినట్లు తెలుస్తోంది. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారించి, దరఖాస్తుదారులు బీపీఎల్ పరిధిలో ఉన్నారా లేదా అని నిర్ధారించాల్సి ఉంటుంది. కానీ, జిల్లాలోని ఏ మండలంలోనూ సరైన విచారణ జరగలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిశీలన కేవలం తూతూమంత్రంగానే జరిగిందని స్పష్టమవుతోంది. విచారణ సమయంలో కొందరు సిబ్బంది రూ.2 వేల నుంచి రూ. వేల వరకు వసూళ్లకు పాల్పడ్డారని.. తద్వారా ప్రభుత్వ, కాంట్రాక్టు ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లించే వారు వంటి అనర్హులు సైతం సులభంగా రేషన్ కార్డులు పొందారని తెలుస్తోంది. తహసీల్దార్ కార్యాలయాల నుంచి డీసీఎస్‌వో (జిల్లా పౌరసరఫరాల శాఖ) ఆమోదానికి వెళ్లిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆమోదించడంతో అనర్హులకు కార్డులు మంజూరయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో అనర్హులకు కార్డులు మంజూరయ్యాయనడానికి అధికారిక లెక్కలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 15,71,022 కాగా.. మొత్తం కుటుంబాల సంఖ్య 3,69,031. కానీ, ప్రస్తుత లెక్కల ప్రకారం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు పొందిన కుటుంబాల సంఖ్య ఏకంగా 4,92,806. అంటే, గత జనాభా లెక్కల్లో గుర్తించిన మొత్తం కుటుంబాల సంఖ్య కంటే లక్షకు పైగా కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు కావడం గమనార్హం. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసమే కొందరు అడ్డదారుల్లో కార్డులు పొందినట్లు స్పష్టమవుతోంది. జిల్లాలో ప్రస్తుతం 31 మండలాలు, 640 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీలు ఉండగా, 759 రేషన్ దుకాణాల ద్వారా 4,92,806 కార్డుల్లోని 16,98,898 మంది సభ్యులకు ఆహార ధాన్యాలు పంపిణీ అవుతున్నాయి. ఈ అక్రమాలను అరికట్టేందుకు రెవెన్యూ ప్రత్యేక బృందాలతో ప్రతి కార్డును పక్కాగా పరిశీలన చేపడితేనే అనర్హులెవరో తెలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అనర్హుల కార్డులు రద్దైతే అర్హులైన పేదలకు కొత్త కార్డులు మంజూరు చేయవచ్చునని.. తద్వారా ప్రభుత్వంపై పడుతున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ భారం కూడా తగ్గుతుందని అంటున్నారు. ఈ అంశంపై విచారణ జరిపి.. అనర్హులు కార్డులు పొందినట్లు తేలితే వాటిని రద్దు చేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# తెలంగాణలో కొత్త రహదారులు, హ్యామ్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్, ఇక దూసుకెళ్లిపోవచ్చు..!




హైదరాబాద్: తెలంగాణలో రహదారుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి రూ.10,547 కోట్ల వ్యయంతో 5,566 కిలోమీటర్ల మేర 400 రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులకు అదనంగా 15 శాతం పనులను చేపట్టే అధికారాన్ని రోడ్లు, భవనాల శాఖకు అప్పగించారు. వ్యూహాత్మక అవసరాలకు ఈ అదనపు నిధులను వినియోగించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రహదారుల నెట్‌వర్క్‌ను పటిష్టం చేసి, మౌలిక వసతుల అభివృద్ధికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్ రోడ్ల నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించగా.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు గత కేబినెట్ సమావేశంలో మొత్తం రూ.10,547 కోట్ల వ్యయంతో 5,566 కిలోమీటర్ల మేర 400 రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ ఆమోదించిన ప్రాజెక్టులకు అదనంగా మరో 15 శాతం వరకు అదనపు పనులను చేపట్టే అధికారాన్ని రోడ్లు, భవనాల శాఖకు కేబినెట్ అప్పగించినట్లు సమాచారం. ఈ అదనపు పనుల విలువ సుమారు రూ.1600 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈ మేరకు అదనపు పనులను చేపట్టేందుకు రోడ్లు- భవనాల శాఖ మంత్రికి పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఫలితంగా, రాష్ట్రంలో మరిన్ని రోడ్లను అభివృద్ధి చేసుకోవడానికి, ముఖ్యమైన కనెక్టివిటీ సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ అదనపు 15 శాతం నిధులను ప్రధానంగా వ్యూహాత్మక అవసరాలకు వినియోగించాలని నిర్ణయించారు. వీటిలో ముఖ్యంగా ప్రాజెక్ట్ కనెక్టివిటీని మెరుగుపరచడం, నగరాలు, పట్టణాల రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్ల నిర్మాణం, పాత వంతెనల స్థానంలో కొత్త బ్రిడ్జిల నిర్మాణం, ప్రమాదాలను నివారించడానికి సేఫ్టీ ఇంప్రూవ్‌మెంట్స్ వంటి అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. ఈ భారీ ప్రాజెక్టుల పనులను వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభించేందుకు రోడ్లు, భవనాల శాఖ యుద్ధప్రాతిపదికన రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే గుర్తించిన రహదారుల విస్తరణ, కొత్త రోడ్ల అభివృద్ధి, గ్రామీణ రహదారుల కలయికలు వంటి పనులపై దృష్టి సారించారు. కాగా, ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంచుకున్న హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్ అనేది ప్రభుత్వానికి తక్షణ ఆర్థిక భారం లేకుండా పెద్ద స్థాయి రహదారి అభివృద్ధిని సాధ్యం చేస్తుంది. ఈ మోడల్ కింద కాంట్రాక్టర్లు ముందుగా నిర్మాణ వ్యయాన్ని భరిస్తారు. పనులు పూర్తయిన తర్వాత లేదా నిర్ణీత మైలురాళ్ల ప్రకారం ప్రభుత్వం దశల వారీగా వారికి చెల్లింపులు చేస్తుంది. ఈ పద్ధతి ప్రభుత్వ ఖజానాపై ఒత్తిడిని తగ్గించి, మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్రతిపాదిత పనులన్నీ పూర్తయితే.. రాష్ట్రంలో రోడ్ల నాణ్యత గణనీయంగా పెరిగి, రవాణా సౌలభ్యం మెరుగుపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# Cross-border infiltration: A big challenge to India's internal security

Cross-border infiltration has become one of India's most serious internal security concerns. Though long a matter of regional unease, it now demands national attention. On 15 August 2025, Prime Minister Narendra Modi highlighted this growing threat from the ramparts of the Red Fort, warning that "illegal infiltrators are snatching the bread and butter of our youth, targeting our daughters and sisters, and capturing forest land belonging to innocent tribals."He characterised these demographic shifts in border areas as more than just local disruptions; they are grave threats to national security. To address this, the government announced the formation of a high-powered Demographic Security Mission, signalling a determined push to counter this challenge. In the early 2000s, India's primary internal security threats were terrorism and separatism in Kashmir, Left-Wing Extremism (LWE), and North-East insurgency. Though these issues persist, their intensity has declined considerably. Naxalism, once active in 182 districts in 2009, has now shrunk to just 18 in 2025. Former PM Manmohan Singh had called it the "single biggest internal security threat" in 2006. According to the Home Ministry, it could be eliminated by March 2026.In the North-East, insurgency has declined by nearly 90 per cent. This progress is largely due to improved infrastructure, integration of alienated communities, and peace accords with insurgent groups.Kashmir has experienced a relative calm following the 2019 abrogation of Article 370. However, a complete resolution remains elusive, as Pakistan and its intelligence agency ISI continue to fuel unrest in the region. Keeping the Kashmir issue alive is essential to their strategic interests and political survival.With these longstanding challenges somewhat under control, illegal infiltration has now surfaced as the most pressing internal security threat.Infiltration is no longer a border-specific problem. Its effects are now deeply felt across the Indian heartland, creating far-reaching social, political, and economic consequences. What was once framed as a humanitarian issue has transformed into a national crisis.Socially, the influx from Bangladesh and Myanmar has altered the demographic makeup of states like Assam, West Bengal, Tripura and other North-Eastern areas. Ethnic balances have been disrupted, causing friction over land, language, and identity. The Assam Movement's legacy looms large, while debates on the Citizenship Amendment Act (CAA) and the National Register of Citizens (NRC) remain active and politically sensitive. There is a growing perception among locals that infiltrators benefit from welfare schemes and political appeasement. This belief has sparked ethnic nationalism and communal tensions. Radical groups are quick to exploit such sentiments, posing further threats to social cohesion. This issue is no longer limited to border regions. Migrants have reached deep into the mainland from Bihar to Punjab and Uttarakhand to Karnataka. Major cities like Delhi, Hyderabad, Gurugram and Pune are witnessing increasing numbers, putting pressure on urban services and housing. What was once a regional problem is now a national one.Politically, illegal infiltration presents dangerous incentives. Most political parties have embraced vote-bank strategies, facilitating fake documents, helping infiltrators settle on government lands, especially along river beds and forest areas, and turning a blind eye to the consequences. Such actions compromise national security for short-term electoral gains and alienate local populations.This deepens mistrust between citizens and the state. If unaddressed, it could lead to unrest, especially in vulnerable regions where demographic pressures are mounting. Economically, illegal infiltration strains both employment and public services. Most undocumented migrants work in agriculture, construction and domestic labour, flooding the market with cheap labour. This depresses wages and displaces local workers.Moreover, many infiltrators are involved in the informal or grey economy, engaging in cattle smuggling, narcotics trafficking, fake currency, and illicit trade. These activities not only weaken the formal economy but also empower organised crime syndicates, some with terrorist links.Public resources such as healthcare, education, and welfare are stretched further by the undocumented population. These burdens threaten to derail India's vision of becoming a developed nation, "Viksit Bharat" by 2047.India's borders are increasingly vulnerable due to evolving tactics by hostile actors. In Punjab, narco-terrorism has gained ground, with drugs and arms being dropped by drones. Along the India-Myanmar border, difficult terrain enables insurgent movement and illegal entry. Cyber radicalisation and sleeper agents disguised as labourers further complicate detection.Recent arrests of Pakistani militants along the Bangladesh-Meghalaya border suggest a strategic shift by Pakistan's ISI, which is now exploiting weaker points along the eastern frontier.Despite the best efforts of border forces, the vast and varied geography presents major enforcement challenges. In 2011, in Malda district, a head constable was killed by cattle traffickers. A local survey revealed that a 500-metre stretch was fully occupied by illegal Bangladeshi settlers, making security operations difficult and compromising local intelligence networks.Such realities prove that infiltration isn't just about border violations; it can weaken internal coordination, disrupt intelligence, and enable collusion with enemy states during crises.The newly announced Demographic Security Mission is a timely and necessary move. But for real impact, it must adopt a zero-tolerance approach.Those involved in facilitating fake IDs and documents must face strict legal consequences.

# RSS inspired by Vasudhaiva Kutumbakam

Bhagwat Ji has always been a strong votary of Ek Bharat Shreshtha Bharat, a firm believer in India's diversity and the celebration of so many different cultures and traditions that are a part of our landSeptember 11th evokes two contrasting remembrances. The first dates back to 1893, when Swami Vivekananda delivered his iconic Chicago address. With the few words, "Sisters and Brothers of America," he won the hearts of thousands present in the hall. He introduced the timeless spiritual heritage of India and the emphasis on universal brotherhood to the world stage. The second is the gruesome 9/11 attacks, when this very principle came under attack thanks to the menace of terrorism and radicalism. There is something else about this day which is noteworthy.September 11, is the birthday of a personality who, inspired by the principle of Vasudhaiva Kutumbakam, has dedicated his entire life to societal transformation and strengthening the spirit of harmony and fraternity. For lakhs of people associated with the Rashtriya Swayamsevak Sangh, he is respectfully referred to as Param Pujya Sarsanghchalak. Yes, I am referring to Shri Mohan Bhagwat Ji, whose 75th birthday is, incidentally, falling in the same year when the RSS marks its centenary. I would like to convey my best wishes to him and pray for his long and healthy life.My association with Mohan Ji's family has been very deep. I have had the good fortune of working closely with Mohan Ji's father, the late Madhukarrao Bhagwat Ji. I have written extensively about him in my book, Jyotipunj. Along with his association with the legal world, he devoted himself to nation-building. He played a pivotal role in strengthening the RSS across Gujarat. Such was Madhukarrao Ji's passion towards nation-building that it groomed his son, Mohanrao, to work towards India's regeneration. It is as if Parasmani Madhukarrao prepared another Parasmani in Mohanrao.Mohan Ji became a Pracharak in the mid-1970s. Upon hearing the word Pracharak, one may mistakenly think it refers to someone who is simply doing prachar or campaigning, propagating ideas. But those familiar with the working of the RSS understand that the Pracharak tradition is at the core of the organisation's work. Over the last hundred years, thousands of young people, inspired by a patriotic zeal, have left their homes and families to dedicate their lives to realising the mission of India First. His early years in the RSS coincided with a very dark period of Indian history. This was the time the draconian Emergency was imposed by the then Congress Government. For every person who cherished democratic principles and wanted India to prosper, it was natural to strengthen the anti-Emergency movement. This is exactly what Mohan Ji and countless RSS Swayamsevaks did. He worked extensively in rural and backward areas of Maharashtra, especially Vidarbha. This shaped his understanding of the challenges faced by the poor and downtrodden.Over the years, Bhagwat Ji held various positions in the RSS. He performed each and every one of those duties with great dexterity. Mohan Ji's years as the head of the Akhil Bharatiya Sharirik Pramukh during the 1990s are still fondly remembered by many Swayamsevaks. During this period, he spent considerable time working in the villages of Bihar. These experiences further deepened his connect with grassroots issues. In 2000, he became the Sarkaryawah and here too, he brought his unique way of working, handling the most complex of situations with ease and precision.In 2009, he became the Sarsan ghchalak and continues to work with great vibrancy. Being Sarsanghchalak is more than an organisational responsibility. Extraordinary individuals have defined this role through personal sacrifice, clarity of purpose and unshakeable commitment to Maa Bharti. Mohan Ji, in addition to doing full justice to the enormity of the responsibility, has also brought to it his own strength, intellectual depth and empathetic leadership, all of which is inspired by the principle of Nation First.If I can think of two attributes Mohan Ji has held close to his heart and imbibed in his work style, they are continuity and adaptation. He has always steered the organisation through very complex currents, never compromising on the core ideology we are all proud of and at the same time address-



ing the evolving needs of society.He has a natural connect with the youth and thus has always focused on integrating more youngsters with the Sangh Parivar. He is often seen engaging in public discourse and interacting with people, which has been very beneficial in today's dynamic and digital world. Broadly speaking, Bhagwat Ji's tenure will be considered the most transformative period in the 100-year journey of the RSS.From the change in uniform to the modifications in the Shiksha Vargs (training camps), several significant changes occurred under his leadership. I particularly remember Mohan Ji's efforts during the COVID period, when humanity battled a once-in-a-lifetime pandemic. In those times, continuing the traditional RSS activities became challenging. Mohan Ji suggested increased usage of technology. In the context of the global challenges, he remained connected with global perspectives while developing institutional frameworks.At that time, all Swayamsevaks made every possible effort to reach out to those in need, while ensuring the safety of themselves and others. Medical camps were organised in several places. We also lost many of our hardworking Swayamsevaks, but such was the inspiration of Mohan Ji that their determination never wavered. Earlier this year, during the inauguration of the Madhav Netra Chikitsalaya in Nagpur, I had remarked that the RSS is like an Akshayavat, an eternal banyan tree that energises the national culture and collective consciousness of our nation. The roots of this Akshayavat are deep and strong because they are anchored in values.The dedication with which Mohan Bhagwat Ji has committed himself to nurturing and advancing these values is truly inspirational. Another admirable quality of Mohan Ji's personality is his soft-spoken nature. He is blessed with an exceptional ability to listen. This trait ensures a deeper perspective and also brings a sense of sensitivity and dignity to his persona and leadership.Here, I also want to write about the keen interest he has always shown towards various mass movements. From Swachh Bharat Mission to Beti Bachao Beti Padhao, he always urges the entire RSS family to add vigour through these movements. In order to further social well-being, Mohan Ji has given the Panch Parivartan, which includes social harmony, family values, environmental awareness, national selfhood and civic duties. These can inspire Indians from all walks of life. Every Swayamsevak dreams of seeing a strong and prosperous nation. To realise this dream, what is required is both clear vision and decisive action. Mohan Ji embodies both these qualities in abundance.Bhagwat Ji has always been a strong votary of Ek Bharat Shreshtha Bharat, a firm believer in India's diversity and the celebration of so many different cultures and traditions that are a part of our land. Beyond his busy schedule, Mohan Ji has always found time to pursue passions like music and singing.Few people know that he is very versatile in various Indian musical instruments. His passion for reading can be seen in several of his speeches and interactions. This year, in a few days from now, the RSS turns 100. It is also a pleasant coincidence that this year, Vijaya Dashami, Gandhi Jayanti, Lal Bahadur Shastri Jayanti and the RSS centenary celebrations are on the same day. It will be a historic milestone for lakhs of people associated with the RSS in India and the world. And, we have a very wise and hardworking Sarsanghchalak in Mohan Ji, steering the organisation in these times. I will conclude by saying that Mohan Ji is a living example of Vasudhaiva Kutumbakam, showing that when we rise above boundaries and consider everyone as our own, it strengthens trust, brotherhood and equality in society. I once again wish Mohan Ji a long and healthy life in service of Maa Bharti.

# Beyond words: The metaphysical architecture of chant

By way of our actions and non-actions, the human body, mind, and soul become fragile and enfeebled. Chanting mantras with utmost concentration and purity of thought enables the mind to regain vigour and robustness, resulting in an alchemical transmutation. Consequently, we are able to enhance the Shiva Tattva, Narayana Tattva, and Guru Tattva in ourselves. The above narrative was regarding Hinduism. However, all religious orders and spiritual organisations endorse the chanting of words and syllables.The intent of these words is to silence the mind, helping it travel from cacophony to symphony. Among Hindus, Buddhists, Jains, and Sikhs, it is the cantillation of OM. Those professing Islam undertake incantations of Qur'anic passages, or the Names of Allah. Christians offer praise to the Lord by chanting scriptural texts, especially the Psalms. Jews too chant from the biblical texts (Old Testament). Practitioners of Sudarshan Kriya, a rhythmic breathing technique, inhale and exhale to the syllables So-ham. Aeons ago lived a Zen Master who specialised in teaching mantras. The foundation of his teachings was absolute faith in the mantra being chanted. Two tutees once approached him and expressed a desire to learn a mantra that would help them fly in the sky. The wise Master wanted to know if they were sure that they would carry out his instructions in toto and with absolute faith, which was agreed to by the mentees. Very soon they began to levitate and, over a period of time, began to fly like majestic birds. Somewhere in the stratosphere one day, the two postulants met and exchanged notes. Said the first novitiate, "Brother, what is the syllable imparted to you by the Holy Master?" "La," replied the second freshman. "Oh! I was given the mantra Ba," remarked the first greenhorn. They surmised that if they were to combine the two mantras, surely their powers would be magnified and they could then circumnavigate the universe. In their minds, they thought it extremely unfair on the part of the Master to impart only one half of the mantra to each of them. Their energy and enthusiasm doubled, but faith punctured, they chanted the mantra Ba-La. Much to their surprise, they came hurtling down and landed with a big thud. The enlightened Master had disseminated the sacred words to his students, which were La and Ba respectively, and not a combination. They were consumed by venomous vipers, as in a game of snakes and ladders, and their virtuosity dissipated in the sands of time.Meanwhile, a young boy's mother lay on the last leg of her life. His father and family were traumatised. The boy overheard the doctor telling his father that only a miracle could save her. In all innocence, he rushed to the chemist in the hospital, placed all his savings with a few rupees on the counter, and asked for the magic drug called "miracle." Taking pity, the chemist handed him vitamin tablets.The boy prayed to Almighty God and gave the "miracle" medicine to his father, certain his mother would be saved.To everyone's amazement, the lady regained consciousness and slowly recovered.The "wonder drug" worked as a placebo in the child's mind, filling the family with positivity that hastened her recovery — astonishing the doctors. This was the power of the mantra: Miracle Drug. Its efficacy lies not in parroting but in imbibing its pristine essence through devotion, dedication, deification, and determination.The writer is the CEO of Chhattisgarh East Railway Ltd. and Chhattisgarh East West Railway Ltd. He is a faculty of the Art of Living


# Trump's tariffs triggers trade shock, sparks global debate

Donald Trump's decision to slap an unprecedented 50 per cent tariff on Indian exports has jolted bilateral trade relations. The move risks undermining ties with India, a vital strategic partner, even as New Delhi opts for restraint — focusing instead on diversifying its export markets rather than retaliatingDonald Trump's slapping an unprecedented 50 per cent tariff on India translates into loss of the American market for textiles, leather, auto parts, gems and jewellery, shrimp etc. American importers and consumers can absorb at the most 15 per cent of the increased cost, and exporters can take a shock of 5 per cent; beyond this the export remains non-viable. In other words, America has put an embargo on trade of these goods from India. Fortunately, pharmaceuticals and electronic goods are not covered in the tariff and export can go on till Trump springs a surprise. The relationship between the US and India is built over 25 years, and India has been extremely sensible in not announcing any retaliatory action. It is only Trump, his trade advisor Peter Navarro and Treasury Secretary Scott Bessent who are blaming India for buying Russian oil and arms, and Russia using the sale proceeds to fund war against Ukraine, despite the fact that China is buying more oil and the EU more gas from Russia.Trump's action to single out India — a strategic partner — has not gone well with his opponents and well-known economists in America. Economists like Robert Wolff have stated that India is the most populous country on the planet and antagonising it amounts to Trump firing a bullet in his own foot, further adding that India would do more business with BRICS countries in the circumstances. Another economist, Jeffery Such, says that America cannot tolerate India's growth, thus causing disruptions, and advised India not to be dependent on America and tilt towards China. Democrats challenged Trump's tariff, where the federal US Appeal Court ruled that the President does not have authority to impose sweeping tariffs on foreign imports, but delayed the implementation till 14th October to enable the Administration to appeal the order in the US Supreme Court. Till that time the tariff remains applicable. Trump and Navarro are confident that the administration will succeed in appeal, as judges appointed by Republicans outnumber those appointed by Democrats. Does it not undermine judiciary's independence? How can America call itself the biggest and oldest democracy? Even if Trump loses in the Supreme Court, he will approach Congress to ratify the tariffs.India has taken action to diversify its export to many countries in Latin America, Africa and Southeast Asia. As many as 40 countries have been approached. Outreach to the UK, Japan, South Korea is bound to push textile exports. The Export Promotion Council will be the mainstay for diversification, connecting with suppliers with good quality, sustainable and innovative products.The countries like Russia and China, where India faces trade deficit, have come forward to open their markets for Indian exports to bridge the deficit. The latest trade figures suggest that India has a trade deficit with Russia to the tune of $60 billion, while that with China is $99 billion.The biggest fallout of such high tariffs would be the slide in production in the sectors threatened by the tariff hike, and these being labour-intensive sectors, India's Finance Minister Nirmala Sitharaman has urged producers and exporters not to lay off workers and not to bring down production. She has further requested them to find alternate markets and diversify exports. The Government is also making moves like GST reforms, proposing to keep two slabs of 5 per cent and 18 per cent. This will give relief to MSMEs and help them cut the cost of production.To attract investments, labour reforms are key. For fear of political repercussions, the Government is holding the activation of four labour codes: on wages, social security, occupational safety and industrial relations. Industries are substituting labour with capital and technology, and thus they aspire for easy hire-and-fire laws. Moreover, hiring these days is on a contractual basis, especially in work relating to CSR funds.India's tilt towards China is evident from PM Narendra Modi's visit to Tianjin for the SCO summit. On the sidelines of the summit, he held very successful bilateral talks with Chinese President Xi Jinping and Russian President Vladimir Putin. China has already lifted the export



ban on fertilisers, rare earth minerals and bore drilling machines, which are quite critical for several of our industries. Nevertheless, our dependency on any one country for supply chain is not good. While we develop our resources for semiconductors and rare earth magnets under the commitment to be swadeshi, we should also tie up with other countries like Australia for the supply of such critical inputs. Likewise, we should not be dependent on one country for our exports. We must capture other markets too. Both the supply chain for import and marketing the goods manufactured through export need diversification, lest any country at any point in time can weaponise it.The Tianjin SCO declaration opposes unilateral coercive measures, including those of an economic nature. The members adopted support for the multilateral trading system, and the SCO can promote it for an inclusive world order. The declaration added that the group will uphold and strengthen an open, transparent, fair, inclusive, non-discriminatory multilateral trading system based on recognised international principles and rules, promoting the development of an open global economy, ensuring fair market access, and duly providing preferential treatment for developing countries. Apart from trade, terrorism found a mention in the declaration. Unlike the SCO Defence Ministers' meet in June, where the 22nd April Pahalgaon terror strike was not adopted, this time the members have condemned the attack and adopted it in the declaration. India was the only SCO state that did not back China's flagship BRI project, as one of its projects, namely the China-Pakistan Economic Corridor, passes through Pakistan-occupied Kashmir. The declaration also noted that the physical safety and security of nuclear facilities must be ensured, even in war periods.In the bilateral with the Russian President, Modi reiterated support for initiatives to address the Ukraine conflict and emphasised the need for cessation of conflict. He also discussed cooperation in areas like trade, fertiliser and security with Putin, who responded that the relationship between the two countries will further develop and that trade and economic ties are seeing positive momentum. The two countries accepted coordinated efforts in the UN, BRICS, G20, and SCO. The bilateral with China indicated that the two countries would accommodate each other's concerns, strengthen multilateral cooperation and expand exchanges and cooperation for mutual benefits.Our relationship with China is improving since last October's Kazan SCO summit, when Modi and Xi Jinping had a bilateral meeting. The border issue between the two is still the flash point. Troop disengagement took place last year, but de-escalation and de-induction have not yet seen the light of day. Despite a good bilateral at Tianjin, we still cannot rely on China fully. During the recent Operation Sindoor, China passed intelligence against India to Pakistan.The Opposition has already charged Modi with having failed to flag it in his recent bilateral. India is facing cross-border terrorism from Pakistan, and China has never supported us. On the trade side, one is always suspicious whether China will bridge the trade deficit, given the fact that they have huge capacity generated for manufacturing of any goods and services. When they can produce it cheaply, why would they import from us? Unless our relationship with China on border, terrorism and trade improves, we keep our fingers crossed.The writer is Retired Head of Karnataka Forest Force and presently teaches Economics in Karnataka Forest Academy







## పసికూన చేతిలో భారత్‌కు ఘోర పరాజయం.. టోర్నీ నుంచి ఔట్!




హాంగ్ కాంగ్ ఇంటర్నేషనల్ సిక్సెస్ టోర్నీలో భారత్‌కు బిగ్ షాక్ తగిలిపింది. గ్రూప్-సీలో భాగంగా పసికూన కువైట్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 27 పరుగుల తేడాతో చిత్తయ్యింది. కువైట్ కెప్టెన్ యాసిన్ పటేల్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్ పతనాన్ని శాసించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కువైట్ నిర్ణీత 6 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. కెప్టెన్ యాసిన్ పటేల్(14 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సలతో 58 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగగా.. బిలాల్ తాహీర్(9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలతో 25) రాణించాడు. భారత బౌలర్లలో స్టువర్ట్ బిన్నీ, నదీమ్, దినేశ్ కార్తీక్ ఒక్కో వికెట్ తీయగా.. మిథున్ రెండు వికెట్లు పడగొట్టాడు.అనంతరం భారత్ 5.4 ఓవర్లలో 79 పరుగులకు ఆలౌటైంది. ప్రియాంక్ పాంచల్(10 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 17), అభిమన్యు మిథున్(9 బంతుల్లో ఫోర్, 3 సిక్సలతో 26), షెహ్‌బాజ్ నదీమ్(8 బంతుల్లో ఫోర్, 2 సిక్సలతో 19) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఓపెనర్ రాబిన్ ఊతప్ప(0) డకౌట్ కాగా.. కెప్టెన్ దినేశ్ కార్తీక్(8), స్టువర్ట్ బిన్నీ(2) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.కువైట్ బౌలర్లలో కెప్టెన్ యాసిన్ పటేల్(3/23) మూడు వికెట్లు తీయగా.. బిలాల్ తాహీర్, అడ్నాన్ ఇడ్రీస్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో టీమిండియా టోర్నీ నుంచి నిష్క్రమించింది. పూల్-సీలోని మిగతా జట్లు కువైట్, పాకిస్థాన్ తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాయి. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే భారత్ గెలిచింది. మిగతా రెండు జట్లు కూడా ఒక్కో మ్యాచ్ గెలిచినప్పటికీ మెరుగైన రన్‌రేట్‌తో ముందడుగు వేసాయి. కువైట్ చేతిలో ఎదురైన ఘోర ఓటమి టీమిండియా రన్‌రేట్‌ను దెబ్బతీసింది.శనివారమే యూఏఈతో జరిగిన బౌల్ మ్యాచ్‌లోనూ భారత్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 6 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. చిప్లి(4), పాంచల్(0), బిన్నీ(0) విఫలమైనా.. మిథున్(16 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సలతో 50 నాటౌట్), కెప్టెన్ దినేశ్ కార్తీ(14 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సలతో 42) సత్తా చాటారు. అనంతరం యూఏఈ 5.5 ఓవర్లలో 2 వికెట్లకు 111 పరుగులు చేసి గెలుపొందింది. దాంతో ఈ టోర్నీలో భారత్ కథ ముగిసింది.హాంగ్ కాంగ్ సిక్సెస్ టోర్నీ క్రికెట్‌లో విభిన్నమైన ఫార్మాట్. ఈ ఫార్మాట్‌లో ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. ఒక్కో ఇన్నింగ్స్‌లో 6 ఓవర్ల చొప్పున ఉంటాయి. వికెట్ కీపర్ మినహా ఫీల్డింగ్ జట్టులోని ప్రతీ ఆటగాడు తప్పనిసరిగా ఒక ఓవర్ బౌలింగ్ చేయాలి. ఒక బౌలర్‌కు మాత్రం రెండు ఓవర్లు వేసే అవకాశం ఉంటుంది. బ్యాటింగ్‌లో ఒక బ్యాటర్ 31 పరుగులు చేస్తే రిటైర్డ్ నాటౌట్‌గా వెనుదిరిగాలి. ఆ తర్వాతి బ్యాటర్లు బ్యాటింగ్ వస్తారు. అవకాశం వస్తే రిటైర్ అయిన ఆటగాడు మళ్లీ బ్యాటింగ్ చేయవచ్చు.నిర్ణీత ఓవర్లు పూర్తికాకముందే ఐదు వికెట్లు పడిపోతే.. చివరి బ్యాటర్‌ను రనౌట్‌గా ఉంచుకొని బ్యాటింగ్ చేయవచ్చు. ఆరో వికెట్ కూడా పడితే ఆలౌట్‌గా పరిగణిస్తారు. వైడ్, నోబాల్‌కు రెండు పరుగులు ఇస్తారు. నో బాల్‌కు ఫ్రీ హిట్ కూడా ఉండదు.ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు బరిలోకి దిగాయి. ఈ 12 జట్లను 4 గ్రూప్‌లుగా విభజించారు. రౌండ్ రాబిన్ పద్ధతిలో ప్రతీ గ్రూప్‌లోని జట్టు..ప్రత్యర్థితో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్లు క్వార్టర్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్లు సెమీఫైనల్స్, అందులో గెలిచిన టీమ్స్ ఫైనల్ ఆడుతాయి. క్వార్టర్ ఫైనల్స్ ఓడిన జట్లు ప్లేట్ సెమీఫైనల్స్ ఆడుతాయి. అందులో గెలిచిన టీమ్ ప్లేట్ ఫైనల్ ఆడుతాయి. గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచే జట్లు బౌల్ లీగ్ ఆడి.. అగ్రస్థానంలో ఉన్న జట్లు బౌల్ ఫైనల్ చేరుకుంటాయి. ఈ స్పెషల్ ఫార్మాట్ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# ‘ది గర్ల్ ఫ్రెండ్’.. వీకెండ్ బుకింగ్స్ జోరు!




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన ‘ది గర్ల్ ఫ్రెండ్’ నిన్న (నవంబర్ 7) థియేటర్లలోకి వచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ‘పుష్ప’, ‘యానిమల్’ వంటి భారీ చిత్రాల తర్వాత రష్మిక నుంచి వస్తున్న పూర్తి స్థాయి రొమాంటిక్ డ్రామా కావడంతో, ఈ సినిమాపై యూత్‌లో మొదటి నుంచి ప్రత్యేక ఆసక్తి నెలకొంది.ఇక మొదటి రోజు కంటే సినిమా రెండో రోజు బుకింగ్స్ లో మెల్లగా గ్రోత్ చూపిస్తోంది. రెండో రోజైన శనివారం ఆన్‌లైన్ బుకింగ్స్ ఊపందుకున్నాయి. ముఖ్యంగా ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ ‘బుక్ మై షో’లో ఈ సినిమా ‘ట్రెండింగ్’ లిస్ట్‌లో కొనసాగుతోంది. సినిమా పేజీపై యూజర్ల నుంచి మంచి యాక్టివిటీ కనిపిస్తుండటం, టికెట్ సేల్స్ పెరుగుతుండటం గమనార్హం.ఈ ఆన్‌లైన్ ట్రెండ్‌ను బలపరుస్తూ, ‘బుక్ మై షో’లో గత 24 గంటల్లోనే ‘ది గర్ల్ ఫ్రెండ్’ సినిమాకు ఏకంగా 34.55 వేలకు పైగా టికెట్లు బుక్ అయ్యాయి. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం వరకు ఈ స్థాయిలో టికెట్లు అమ్ముడవ్వడం చూస్తుంటే, వీకెండ్ కోసం ఆడియన్స్ ఈ సినిమాను బెస్ట్ ఆప్షన్‌గా చూస్తున్నారని అర్థమవుతుంది.ఈ బుకింగ్స్ ట్రెండ్ ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై (తెలుగు వెర్షన్) వంటి మెట్రో నగరాల్లోని మల్టీప్లెక్స్‌లలో బలంగా కనిపిస్తోంది. ఇది రెగ్యులర్ రొటీన్ మసాలా సినిమా కాకుండా, డిఫరెంట్ లవ్ డ్రామా కావడంతో, మల్టీప్లెక్స్ ఆడియన్స్ నుంచి సినిమాకు మద్దతు లభిస్తున్నట్లు ఈ ఆన్‌లైన్ సేల్స్ తో అర్థమవుతుంది.ఒక సినిమా ‘ట్రెండింగ్’లో ఉండటం, గంట గంటకూ టికెట్ల అమ్మకాలు పెరగడం అనేది ఆ సినిమాపై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిందనడానికి అసలు ఉదాహరణ. మొదటి రోజు టాక్‌తో సంబంధం లేకుండా, వీకెండ్ ఎంజాయ్‌మెంట్ కోసం ఫ్యామిలీస్, యూత్ ఈ సినిమాకు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ఈ శనివారం ఆన్‌లైన్ బుకింగ్స్‌లో ‘ది గర్ల్ ఫ్రెండ్’ మంచి జోరు చూపిస్తోంది. ఇదే ట్రెండ్ ఈరోజు సాయంత్రం షోలకు, అలాగే రేపు ఆదివారం కూడా కొనసాగితే, సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించే అవకాశం బలంగా కనిపిస్తోంది.

# అజిత్ ‘ఎ కె64’.. కిల్లింగ్ స్క్వాడ్!



అజిత్ ఫ్యాన్స్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. ఆయన 64వ సినిమా (‘ఎ కె64’ వర్కింగ్ టైటిల్) గురించి వస్తున్న అప్‌డేట్స్ హై రేంజ్‌లో ఉన్నాయి. ‘మార్క్ ఆంటోని’ ఫేమ్ అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఈ సినిమా పక్కా పాన్‌ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ స్కేల్, బడ్జెట్ చూసి ఇండస్ట్రీ వర్గాలు షాక్ అవుతుంటే, ఇప్పుడు లీకైన ఒక న్యూస్.. ఈ హైప్‌ను మరో రేంజ్ కి తీసుకెళ్లింది.విషయం ఏంటంటే, ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌లో అజిత్‌తో పాటు మరో ఇద్దరు పవర్‌హౌస్ యాక్టర్లు జాయిన్ అవుతున్నారట. వాళ్లు మరెవరో కాదు, ‘మక్కల్ సెల్వన్’ విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్. ఈ ముగ్గురినీ ఒకే ఫ్రేమ్‌లో ఊహించుకుంటేనే ఫ్యాన్స్‌కు పూనకాలు వస్తున్నాయి. కోలీవుడ్‌లో ఇప్పుడు ఇదే హాటెస్ట్ న్యూస్.అయితే అసలు ట్విస్ట్ ఇక్కడే ఏమిటంటే.. వీళ్లిద్దరూ అజిత్‌కు ఫ్రెండ్స్‌గా వస్తారా లేక విలన్లుగా ఢీ కొడతారా అనేది సస్పెన్స్. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, వీళ్లవి రొటీన్ గెస్ట్ రోల్స్ లాంటివి కాదట. స్టోరీలో మేజర్ టర్నింగ్ పాయింట్స్ ఇచ్చే, మల్టీ లేయర్డ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లట. ముఖ్యంగా విజయ్ సేతుపతి లాంటి యాక్టర్ ఉన్నాడంటే మామూలు విలనిజం ఉండదు.‘%ూఖ%64’ను డైరెక్టర్ అధిక్ చాలా గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నాడు. ఇది అజిత్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీ అని, ఈ సినిమా కోసం అజిత్ కూడా తన కెరీర్‌లోనే అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటున్నాడని టాక్. టాప్ క్లాస్ టెక్నీషియన్స్, హాలీవుడ్ యాక్షన్ మాస్టర్స్‌తో ఒక విజువల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నారు.ఈ కాస్టింగ్ లిస్ట్ చూస్తుంటేనే అర్థమవుతోంది, ఇది కేవలం తమిళనాడు టార్గెట్ కాదు. పక్కా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ కొట్టాలని గట్టిగా ఫిక్స్ అయ్యారు. అజిత్ స్టైల్, విజయ్ సేతుపతి యాక్టింగ్, లారెన్స్ ఎనర్జీ.. ఈ మూడు కలిస్తే బాక్సాఫీస్ షేక్ అవ్వడం ఖాయం.ప్రస్తుతానికి ఈ న్యూస్ లీకుల దశలోనే ఉన్నా, జనవరిలో మేకర్స్ ఫుల్ డీటెయిల్స్‌తో అఫీషియల్‌గా అనౌన్స్ చేస్తారని సమాచారం. ఒకవేళ ఈ ముగ్గురి కాంబో నిజమైతే, ‘ఎ కె64’ అజిత్ కెరీర్ లోనే మరో బిగ్ మూవీగా నిలవడం పక్కా అని ఫ్యాన్స్ ఎలివేషన్స్ ఇస్తున్నారు. మరి ఈ విషయంలో ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి.

# స్టైలిష్ ఫోజులతో ఆకట్టుకుంటున్న రకుల్!



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో తెలుగు ఆడియన్స్ హృదయాలను దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్లో దేదే ప్యార్ దే 2 సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్లో జోరుగా పాల్గొంటున్న ఈమె అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ పలు గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా వైట్ కలర్ లేటెస్ట్ ట్రెండీ అవుట్ ఫిట్ ధరించిన ఈమె అందులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ వాటిని అభిమానులతో పంచుకుంది.కుర్చీలో కూర్చొని స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈమె మరొకవైపు అందాలు ఆరబోస్తూ తన అందంతో ప్రేక్షకులను మెప్పించింది. ఈ ఫోటోలను షేర్ చేస్తూ దేదే ప్యార్ దే 2 మూవీ ప్రమోషన్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ప్రస్తుతం రకుల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.రకుల్ నటిస్తున్న దేదే ప్యార్ దే 2 మూవీ విషయానికి వస్తే.. అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్ 2019లో నటించిన దేదే ప్యార్ దే సినిమా సీక్వెల్ గా దేదే ప్యార్ దే 2 రాబోతోంది ఇటీవల ఈ ట్రైలర్ విడుదల అవ్వగా ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాని టీ సిరీస్, లవ్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మించాయి. అన్షుల్ శర్మ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్ మాధవన్ ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ కి తండ్రి పాత్రలో కనిపిస్తున్నారు. నవంబర్ 14వ తేదీన ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టిన చిత్ర బృందం అటు రకుల్ కూడా గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.ప్రముఖ తెలుగు చలనచిత్ర నటిగా పేరు సొంతం చేసుకున్న ఈమె.. తమిళ్, కన్నడ , హిందీ భాషలలో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఈమె ఒక పంజాబీ కుటుంబంలో జన్మించినప్పటికీ.. తెలుగు ప్రేక్షకులు ఈమెను ఓన్ చేసుకోవడంతో ఇక్కడే సినిమాలు చేస్తూ కొంతకాలం హైదరాబాదులో కూడా నివసించింది. ఇక్కడ అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కి వెళ్ళిపోయిన ఈమె.. అక్కడే ప్రముఖ నటుడు , నిర్మాత అయిన జాకీ భగ్నానీతో ఏడు అడుగులు వేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తోందని చెప్పవచ్చు. మరి ఈసారైనా ఈ చిత్రంతో రకుల్ కి సక్సెస్ లభిస్తుందో లేదో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM